18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 04 ఏప్రిల్ 2025 | పేజీలు 12

## ఉపాధి హామీలో 1 కోటి 20 లక్షల పనిదినాలు కల్పిస్తాం..



రూ.375 కోట్లను వేతనాల రూపంలో చెల్లించేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం

2024-25 లో జిల్లాలో 2.12 లక్షల కుటుంబాలకు 109.25 లక్షల పనిదినాలు కల్పించి, రూ. 287.01 కోట్లను వేతనాల రూపంలో ఉపాధి కూలీలకు చెల్లించాం

ఉపాధి హామీ పనులను జాబ్ కార్డుదారులు విరివిగా ఉపయోగించుకోవాలి

ప్రెస్ మీట్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వెల్లడి

3 లో


## నాయకా ఇదేం పని..

## మరుగుదొడ్డి స్థలం అమ్మేశాగా!?

- అడిగేవాడు లేరని ఓ టిడిపి నాయకుడి ఆగడాలు
- ఆ టిడిపి నాయకుడి తీరుపై చీదరించుకుంటున్న జనం
- అన్నీ తెలిసినా మౌనంగా మండల స్థాయిలో అధికారులు

కొందరు నాయకుల ధన దాహం ప్రజలను కష్టాల్లోకి నెట్టేస్తోంది. ఎప్పుడు డబ్బులు అవసరం అనుకుంటే అప్పుడు తమ కనుచూపుమేరలో ఉన్న వేటిని వదలడం లేదని తెలుస్తుంది. ఆ నాయకుల ధన దాహంలో భాగమే ఆఖరికి ప్రజలకు ఉపయోగపడే మరుగుదొడ్డి స్థలాన్ని సైతం ఎంచక్కా అమ్మేసిన ఉదంతం ఒకటి ఇలా వెలుగులోకి వచ్చింది...

బుక్కరాయ సముద్రం, మేజర్ న్యూస్



**ఆ వివరాలు ఒకసారి పరిశీలిస్తే..**

శింగనమల నియోజకవర్గం బుక్కరాయ సముద్రంలోని ఆ గ్రామం లో సర్వే నెంబర్లు 186, 189 లోని ప్రజా ప్రయోజనార్థం ఓ 10 సెంట్లు మరుగుదొడ్డి స్థలానికి కేటాయించారు. ఈ స్థలంపై ఆ నాయకుని కన్ను పడడమే ఆలస్యం ఇంకేముంది ఎంచక్కా ఎలాంటి పట్టా లేకుండానే ఆ భూమిని ఇతరులకు అమ్మేశాడు. అదికూడా అదే గ్రామానికి చెందిన వ్యక్తులకు అమ్మడం ఇక్కడి విశేషం. ఇదే విషయాన్ని మండల ఉన్నతాధికారులైన ఎంపీడీవోకి, తహసిల్దార్ కు ఆ గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఫిర్యాదు చేయడం కూడా జరిగింది. అయినా సరే ఆ వ్యక్తి పైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనక అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. ఆ కబ్జా చేసిన నాయకుడు సైతం ఓ ముఖ్య ప్రజా నాయకుడి సహకారంతోనే ఖర్చులకోసం ఆ స్థలాన్ని అమ్మేశామని పలువురు మీడియా వారికి చెబుతుండడం విశేషం. మరి ఈ విషయంపై ఆ నియోజకవర్గపు ముఖ్య ప్రజా ప్రతినిధి ఏ మేరకు స్పందిస్తారో

2 లో






డి.హిరేహాళ్ మండలం ఓబులాపురం గ్రామానికి శాపంగా మారిన సాయికృష్ణ మినరల్స్

## మసిబారుతున్న గ్రామాలు

- పట్టించుకోని పరిశ్రమ యాజమాన్యాలు
- ప్రజాభిప్రాయవేదిక వాగ్దానాలు గాలికి
- అనారోగ్యానికి గురవుతున్న సమీప గ్రామ ప్రజలు



ఇంట్లో పడిన దుమ్మును చూపుతున్న మహిళ

**రాయదుర్గం, మేజర్ న్యూస్!**

ఎన్నో ఆశలతో కలలు గనే గ్రామ ప్రజలకు అధికారుల మాటలు నిజమేనేమో అనిపించవచ్చు. మా గ్రామ పరిసరాల్లో పరిశ్రమ వస్తే ఉపాధి దొరికి, పూట గడుస్తుంది అని ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజల ఇంటికి దుమ్ము, ఒంటికి రోగాలు మాత్రమే మిగిల్చారు. ప్రజాభిప్రాయ వేదికలో ఇచ్చిన వాగ్దానాలు గాలికొదిలేశారు. రాయదుర్గం నియోజకవర్గం డి.హీరేహాళ్ మండలం ఓబుళాపురం గ్రామ ప్రజల పరిస్థితి అచ్చం అలాగే ఉంది. ఓ వైపు బీఐఓపి ఫ్యాక్టరీ, మరోవైపు విజయగౌడకు చెందిన సాయి క్రిష్ణ మినరల్స్ అనే క్రషర్ ఆ గ్రామ ప్రజలకు కన్నీరే మిగులుస్తోంది. విజయగౌడ చుట్టు పక్కల ఉన్న స్పాంజేరియన్ ఫ్యాక్టరీల నుండి బొగ్గు, వేస్ట్ మెటీరియల్, ఫిల్టర్ అయిన్ డస్ట్ తెచ్చుకుని కలిపి క్రషింగ్ చేస్తున్నాడు. ఆ క్రషర్ ను మినిపరిశ్రమగా నడుపుతున్నాడు. ఈ క్రషర్ నుండి వెలువడే దుమ్ము, దూళి ఇళ్లపైన, ఇళ్లల్లోకి వచ్చి పడుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

4 లో

> పరిశ్రమలు వస్తే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతాయి, పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయి, పరిశ్రమల చుట్టూ ఉండే రైతులకు పంటలు పండకపోయినా, ఎకరాల ప్రకారం నష్టపరిహారం అందుతుందని, ఏ అవసరం వచ్చినా మా దృష్టికి తెస్తే మీ సమస్యలు తీరుస్తాం అంటూ ప్రజాభిప్రాయ వేదికలో పరిశ్రమ యాజమాన్యం, వారి నుండి పెద్ద మొత్తంలో నూటికేసులు తీసుకెళ్లే అధికారుల మాటలు నమ్మకం కలిగించాయి.

సామాజిక మాధ్యమాల్లో కులాల మధ్య రెచ్చగొట్టే విధంగా

## పోస్టులు పెడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సామాజిక మాధ్యమాల్లో కులాలు మధ్య విద్వేషాలు సృష్టించే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ హెచ్చరించారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్ స్టాగ్రామ్, టెలిగ్రామ్, యూట్యూబ్, ఎక్స్ (ట్విట్ట ర్) ఇతర సోషల్ మీడియా లో ఇతరులను కించపరిచేలా అనుచిత, అనైతిక, అవమానకర రీతిలో పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటామన్నారు. నిజానిజాలు తెలుసుకోకుండా వివాదాస్పద విషయాలు లేదా తప్పుదారి పట్టించే ఫేక్ న్యూస్ పెట్టినా... షేర్ చేసే వారిపై, అనుచిత/అసభ్య పోస్టులు పెట్టడానికి ప్రోత్సహించటం, సహకరించటం వంటివి కూడా చట్టరీత్య నేరం అని తెలిపారు. రాజకీయంగాను...కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసినా చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలలో ఇతరులకు

మిగతా 2లో

## నాయకా ఇదేం పని... మరుగుదొడ్డి స్థలం అమ్మేశారా!?

›› మొదటి పేజీ తరువాయి

వేచి చూడాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఆ మరుగుదొడ్డి స్థలాన్ని తీసుకున్న ఆ అమాయకపు ప్రజలు ఆ స్థలానికి సంబంధించిన పట్టా అడుగుతుంటే త్వరలోనే రెవెన్యూ అధికారులతో చేయించి ఇస్తానని ఆ టిడిపి నాయకుడు చెబుతూ ఉండడం మరో విశేషం. అత్యంత సన్నిహిత వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు ఎప్పుడు వివాదాస్పదంగా ఉన్న ఆ గ్రామంలో ఆ స్థలాన్ని విక్రయించిన ఆ నాయకుడు ఎవరు అన్నది ఇప్పటికే మీకు అర్థమై ఉంటుంది. మరో కథనంలో పూర్తి వివరాలతో బహిర్గతం చేస్తామని మేజర్ న్యూస్ తెలియజేస్తోంది.

## చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు

›› మొదటి పేజీ తరువాయి

ఇబ్బంది కలిగే విధంగా ...ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్నా... తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసినా... వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసినా ఆ గ్రూపు అడ్మిన్ ను బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయన్నారు. ఇతరుల మనోభావాలు, మానాభిమానులు దెబ్బతినేలాగానీ కుల/మత/రాజకీయ వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చేలా, మతపరమైన, సున్నిత అంశాల్లో వదంతులు/అవాస్తవాలు ప్రచారం చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించేలా పోస్టులు పెట్టరాదు అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు ఉపయోగించుకోవాలే తప్ప దుర్వినియోగం చేయడం... విద్వేషాలు, శాంతిభద్రతల సమస్యలు సృష్టించేలా వ్యవహరించరాదు. మంచి పనులకు కాకుండా చట్ట ప్రతిరేకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగా సైబర్ సెల్ సిబ్బందిచే నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది కావున ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే గుర్తించి అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు.

## కూడేరు రైతులు పంట రుణాలు రెన్యువల్ చేసుకోండి

**ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ సురేంద్ర కుమార్,**




కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంకు యందు క్రాప్ లోన్ తీసుకున్న రైతులు ఏప్రిల్ నెల 7వ తేదీ నుండి ఏప్రిల్ 14వ తేదీ వరకు అన్ని గ్రామాల రైతులకు క్రాప్ లోన్ రుణాలు రెన్యువల్ చేయడం జరుగుతుందని, క్రాఫ్ లోన్ తీసుకున్న రైతులు ప్రతి ఒక్కరూ పైన కనపరిచిన తేదీ లోపలగా రైతులందరూ రెన్యువల్ చేసుకోవాలని, రైతులకు తెలియజేశారు, సకాలంలో రెన్యువల్ చేసుకుంటే ప్రభుత్వం నుండి వచ్చే ఇన్సూరెన్స్,ఇన్పుట్ సబ్సిడీ ఇలాంటివి ప్రభుత్వం నుండి వచ్చే అవకాశాలను మీరు సద్వినియోగం చేసుకోవాలని, రైతులను కోరారు, మీకు కేటాయించిన తేదీలలో రెన్యువల్ తప్పక రైతులు చేసుకోవాలని స్టేట్ బ్యాంక్ మేనేజర్ సురేంద్ర కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ గోపికృష్ణ విలేకరులకు తెలియజేశారు, రెన్యువల్ చేయించుకోవడం కోసం బ్యాంకుకు వచ్చే రైతులు పట్టా పాస్ బుక్ జిరాక్స్, వన్ బి అడంగల్ వర్జినల్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డ్, పాస్ ఫోటో వీటిని తప్పకుండా రైతులు వెంట తీసుకుని రావాలని ఫీల్డ్ ఆఫీసర్ గోపికృష్ణ రైతులను కోరారు.

## ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



కుందుర్పి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) ఆధ్వర్యంలో గురువారం మజ్జిగ పంపిణీ చేసినట్లు ఏపీటీఎఫ్ నాయకులు బిసి తిమ్మప్ప, మంజునాథ్ లు తెలిపారు. మండల కేంద్రానికి వివిధ పనులపై వచ్చే ప్రజల దాహార్తి తీర్చడం కోసం బ్యాంక్ సర్కిల్లో ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ప్రతి గురువారం మజ్జిగ పంపిణీలో భాగంగా గురువారం ఉదయం మహిళా ఉపాధ్యాయులు సునీత, గీతారాణి, నాగవేణిలు స్వంత ఖర్చులతో మజ్జిగ అందించారు. ఈ కార్యక్రమంలో మహన్తేష్, ఈరప్ప, తిరుపాల్, దీప్తి, అమరావతి, గోవర్ధన, విష్ణు, నవీన్, సతీష్ అనేకమంది ప్రజలు పాల్గొన్నారు.





## అనధికార లేఔట్లపై కొనసాగుతున్న ప్రక్షాళన..

**చైర్మన్ టి.సి. వరుణ్, వైస్ చైర్పర్సన్ శివ్ నారాయణ శర్మ ఆదేశాలతో అనధికార లేఅవుట్ లపై ఉక్కుపాదం...**

**పంచాయతీ కార్యదర్శులతో కలిసి లేఅవుట్ రాళ్లు, కాంపౌండ్ గోడలను తొలగించిన ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ హరీష్ చౌదరి అహుడ ప్లానింగ్ సిబ్బంది...**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి: అహుడ ఆదాయానికి గండి కొడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ లేఔట్ లు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అహుడ చైర్మన్ టీసీ వరుణ్ హెచ్చరించారు. అనధికారికంగా వేసిన లే అవుట్లపై విస్తృత చర్యలు తీసుకోవాలన్న వైస్ ఛైర్పర్సన్ శివ్ నారాయణ శర్మ ఆదేశాలతో అహుడ యంత్రాంగం కొరడా ఝులిపిస్తోంది. మార్చి 7వ తేదీ, మార్చి 22వ తేదీ వరుసగా దాడులు నిర్వహించిన అధికారులు తాజాగా ఏప్రిల్ 2వ తేదీన వైస్ ఛైర్పర్సన్ అనంతపురము, శ్రీ సత్య సాయి జిల్లాల జిల్లా పంచాయతీ అధికారులు, ఈ ఓ పి ఆర్ డి, పంచాయతీ సెక్రటరీ ల తో ఆన్లైన్ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి పంచాయతీలోని అన్ని భవనములకు పంచాయతీ సెక్రటరీ ల కు ప్రభుత్వం నిర్దేశించిన అధికారములకు తగినట్టుగా కేవలం ఆన్లైన్ లో మాత్రమే అనుమతులు మంజూరు చేయాలని, అలాగే వారి పరిధిలోని అన్ని అనధికారిక లేఅవుట్ ల పై తక్షణమే చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. వైస్ ఛైర్పర్సన్ ఆదేశాలకు అనుగుణంగా గురువారం అహుడ సిబ్బంది అనంతపురము – తాడిపత్రి రోడ్డు లో బుక్కరాయసముద్రం, రెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించారు. బుక్కరాయసముద్రం లోని సర్వేనెంబర్ 184 లో 1.40 ఎకరాలు, సర్వేనెంబర్ 252 లో 2 ఎకరాలు, సర్వేనెంబర్ 157, 160 లో 7.50 ఎకరాలలో ( వల్లభ బృందావన్ వెంచర్ ), సర్వేనెంబర్ 253 లో రెండు ఎకరాలు, సర్వేనెంబర్ 456 లో 5.10 ఎకరాలు, రెడ్డిపల్లి సర్వే నంబర్ 33 లో 2.70 ఎకరాలలో అనధికారికంగా వేసిన లేఅవుట్ లలో ప్లానింగ్ అధికారి ఇషాక్, జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ హరీష్ చౌదరి ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం పంచాయతీ కార్యదర్శి పెద్ది శ్రీనివాసులు, రెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి సుజన లు తమ సిబ్బందితో కలిసి రాళ్లను తొలగించారు. ఆయా లేఔట్ల యజమానులకు నోటీసులు జారీ చేశారు. నియమ నిబంధనల మేరకు అనుమతులు తీసుకొని పక్షంలో తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా అహుడా చైర్మన్ టిసి వరుణ్ మాట్లాడుతూ.. అనధికార లే అవుట్ల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెండు బృందాలు అహుడ పరిధిలోని 13 నియోజకవర్గాల వ్యాప్తంగా పర్యటించి అనధికార లేఔట్లను గుర్తిస్తాయన్నారు. వెంచర్లు వేయదలచిన యజమానులు తప్పనిసరిగా నిబంధనలకు లోబడి అహుడ అనుమతులు తీసుకోవాలని చైర్మన్ టీసీ వరుణ్ మరియు వైస్ ఛైర్పర్సన్ శివ్ నారాయణ శర్మ స్పష్టం చేశారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం...

### వాటిని నిలువరించడం మనందరి బాధ్యత

**గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం (1994)పై విద్యార్థినులకు అవగాహన**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటిని నిలువరించడం మనందరి బాధ్యత అని హెల్త్ ఎడ్యుకేటర్ యు వెంకటరమణ తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పివి అనికేత్ ఆధ్వర్యంలో గురువారం నింబగల్ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు బాలవివాహాలు, బాలవివాహాల నిరోధక చట్టం ( 2006) పై అవగాహన సదస్సు నిర్వహించారు. హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీ పురుష నిష్పత్తిలో గణనీయమైన తేడా ఉందని గుర్తు చేశారు. స్త్రీల నిష్పత్తి తగ్గడానికి ప్రధాన కారణం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మగ పిల్లవాడే వారసుడు, వంశోద్ధారకుడు అనే భావన కలిగి ఉండడమే అని తెలిపారు. భావి భారత పౌరులుగా మీరు మీ కుటుంబాన్ని, సమాజాన్ని మార్చాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, చేయించుకున్నా, ప్రోత్సహించినా అలాంటి వారికి జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు ఆడబిడ్డలను వారసులుగా స్వీకరించినప్పుడే స్త్రీల నిష్పత్తి మగవారితో సమానమవుతుందని, కాబట్టి మీరే కుటుంబ సభ్యులను, సమాజాన్ని చైతన్య పరచాలని సూచించారు. స్త్రీల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించకుండా వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇందులో భాగంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బేటి బచావో, బేటి పడావో కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. ఆడబిడ్డను కాపాడుకుందాం, వారిని చదవనిద్దాం, ఎదగనిద్దాం అన్న గొప్ప సంకల్పంతో పథకాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. సమాజంలో స్త్రీ రకరకాల పాత్రలను పోషిస్తూ మానవజాతి మనుగడకు ఎంతో ఉపయోగపడుతున్నారని, అలాంటి స్త్రీని అనగదొక్కడమే కాకుండా, అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అబార్షన్ చేయించుకొని ఆడ శిశువు అని తెలుసుకొని భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని, దీంతో సమాజాన్ని అమ్మలేని అనాథగా మారుస్తున్నారని అవగాహన కల్పించారు. ఈ సమాజానికి స్త్రీ భార్యగా కావాలి, తల్లిగా కావాలి, సోదరిగా కావాలి కానీ కూతురుగా అవసరం లేదా అని దిశా నిర్దేశం చేశారు. బాలికలు కూడా బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, ఉన్నత విద్య అభ్యసించి మంచి ఉద్యోగాల్లో చేరాలని ప్రోత్సహించారు. ఆడపిల్లలు నిర్దేశిత వయస్సు 18 ఏళ్లు లోపు పెళ్లిళ్లు చేసుకోరాదని, బాల్య వివాహాలతో వివిధ రకాల ఆరోగ్య సమస్యలు సంభవిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు ఎం ప్రసాదరావు, ఏఎన్ఎం నాగమ్మ, ఎం ఎల్ హెచ్ మౌనిక, ఆశా కార్యకర్తలు ఉమాదేవి, శాంతి, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో అనాథ మృతదేహానికి అంతిమ సంస్కారం



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణం లోని స్థానిక పాత బస్టాండ్ చింతమాను దగ్గర 50 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు 2టౌన్ పోలీసులు ఆ నలుగురు సేవా సమితి సభ్యులకు సమాచా రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్ ఆదేశాల మేరకు ఆ నలుగురు సేవా సమితి సభ్యులు అనాథ మృతదేహానికి అంతిమ సంస్కారములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షుడు రవీంద్ర, టూ టౌన్ వీరాంజనేయులు, ఓబులేష్, సభ్యులు, లింగేశ్వర్, రత్నమ్మ, ఈరమ్మ, అంజి బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కుందుర్పిలో నేటి నుండి మూడు రోజుల పాటు వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక పెట్రోల్ బంక్ సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి విగ్రహ కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా శుక్రవారం గణపతి పూజతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ప్రారంభమై మూడవ రోజు ఆదివారం పూర్తి అవుతుందన్నారు. చివరి రోజు కార్యక్రమానికి అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనేకమంది ఎమ్మెల్యేలు తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని ఈ కార్యక్రమంలో వాల్మీకులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## ఉపాధి హామీలో
# 1 కోటి 20 లక్షల పనిదినాలు కల్పిస్తాం..



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** : అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 2024-25వ ఆర్థిక సంవ త్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సాధించిన ప్రగతి, 2025-26వ ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విజయవంతంగా అమలు చేయడం ద్వారా కూలీలకు ఉపాధి, గ్రామీణ ప్రాంతాలలో మౌళిక సదుపాయాల కల్పన మరియు సుస్థిర ఆస్తుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ పథకం మౌళిక సదుపాయాల కల్పన, సుస్థిరమైన ఆస్తుల ఏర్పాటుకు ఒక వరంలాంటిదన్నా రు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన ప్రగతికి సంబంధించి జిల్లాలో 2.12 లక్షల కుటుంబాలకు 109.25 లక్షల పనిదినాలు కల్పించి, 287.01 కోట్ల రూపాయలను వేతనాల రూపంలో ఉపాధి కూలీలకు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద నీటి నిల్వ, సంరక్షణ పనుల కింద 238 చెరువుల యందు పూడిక తీత పనులు, 575 సేద్యపు నీటి కుంటలు, 1,276 కొండలలో నీటి నిల్వ కందకాలు, 2,347 డగ్ అవుట్ పాండ్స్, 374 పంట కాలువలలో పూడిక తీత పనులు చేపట్టామన్నారు. మౌలిక వసతులకు సంబంధించి 194.57 కిలోమీటర్ల సిసి రోడ్లను 73 కోట్ల 86 లక్షల 18 వేల రూపాయలతో, 10.39 కిలోమీటర్ల బిటి రోడ్లను 4 కోట్ల 85 లక్షల 60 వేల రూపాయలతో, 7.25 కిలోమీటర్ల సిసి డ్రైన్స్ ను మూడు కోట్ల 93 లక్షల 60 వేల రూపాయలతో, 1,437 పశువుల షెడ్లను 29 కోట్ల 16 లక్షల 90 వేల రూపాయలతో చేపట్టడం జరిగిందని తెలిపారు. పశువుల షెడ్లకు సంబంధించి రాష్ట్రంలో అనంతపురం జిల్లా రెండవ స్థానంలో ఉందన్నారు.

జిల్లాలో గత సంవత్సరం పూర్తి చేసిన నీటి నిల్వ, సంరక్షణ పనుల ద్వారా 1.74 టీఎంసీ ల నీటిని భూగర్భ జలాలుగా పెంపొందించడం జరిగిందన్నారు. ఉద్యాన పంటలకు సంబంధించి 8051.94 ఎకరాలలో (3220.77 హె.) విస్తీర్ణములో ఉద్యాన పంటలలో వివిధ రకాలైన మామిడి, దానిమ్మ, బత్తాయి, జామ, నేరేడు మొదలగు పండ్ల తోటల పెంపకము చేపట్టడం జరిగిందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం లో 120.00 లక్షల పనిదినాలు కల్పించి 375.00 కోట్ల రూపాయలు వేతనాల రూపంలో చెల్లించడానికి లక్ష్యముగా నిర్దేశించుకున్నామన్నారు. 2025-26 మొదటి త్రైమాసికములో భాగంగా ఏప్రిల్ నెలకు 24.62 లక్షల పనిదినాలు, మే నెలకు 32.59 లక్షలు, జూన్ నెలకు 10.79 లక్షల పనిదినాలు కలిపి మొత్తం 68.00 లక్షల పనిదినాలు పూర్తి చేసేందుకు లక్ష్యముగా నిర్దేశించామన్నారు. అలాగే 8,000 ఎకరాలలో పండ్లతోటల పెంపకము చేపట్టనున్నామన్నారు. ఉపాధి హామీ కింద పనులు జరుగుతున్న ప్రాంతంలో కూలీలకు అవసరమైన నీడ ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, మజ్జిగ అందించడం, ఫస్ట్ ఎయిడ్ కిట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఉద్యాన పంటలకు సంబంధించి ఉపాధి హామీ, ఎమ్ఐడిహెచ్ (ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్) పథకాలు ఉన్నాయని, దాని కింద 1,500 హెక్టార్లలో ఉద్యాన పంటలను క్రాప్ సబ్సిడీ, ప్లాంట్ మెటీరియల్ ఇస్తూ ప్రోత్సహిస్తున్నామన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం లక్ష్యాలు, కార్యాచరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 646 పశువుల నీటితొట్టెల నిర్మాణాలు, 31 చెరువుల పునరుద్ధరణ పనులు, 9 వేల ఫారం పాండ్స్ నిర్మాణాలు, 93 కిలోమీటర్ల మేర సప్లై, ఫీడర్ చానల్ యందు పూడిక తీత పనులు, సగటు వేతనంలను "పంచ ప్రాధాన్యతలు" గా నిర్దేశించుకొని రాబోవు మూడు మాసాలకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.సిసి రోడ్లు, బిటి రోడ్లు, సిసి డ్రైన్స్, పశువుల తొట్టెలు మొదలకు పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు.

ఉపాధి హామీ పనులను జాబ్ కార్డుదారులు విరివిగా ఉపయోగించుకోవాలని, తద్వారా ఆదాయం పొందాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలశక్తి అభియాన్ ను దేశంలో 151 జిల్లాలలో అమలు చేయడం జరుగుతోందని, అనంతపురం జిల్లాలో కూడా ఈ పథకం కింద నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలు పెంపొందించే చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో 109 కోట్లతో 6,948 పనులను పూర్తి చేసి దేశంలో 11వ స్థానంలో నిలిచామన్నారు.

స్వర్ణ ఆంధ్ర కింద వ్యక్తిగత సోక్ పిట్ల నిర్మాణంలో 5వ స్థానంలో, కమ్యూనిటీ సోక్ పిట్ల నిర్మాణంలో 2వ స్థానంలో ఉన్నామన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లె పుష్కరిణి కార్యక్రమం తీసుకొచ్చారని, ఇందులో భాగంగా ఒక మండలానికి ఒక చెరువుని శుభ్రం చేసి ప్లాంటేషన్ చేపట్టి ఆహ్లాదకరంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2024-25 రబీకి గాను జిల్లాలో ఏడు మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని, జిల్లాలో తీవ్ర ప్రభావిత ప్రాంతాలైన బెలుగుప్ప, గుంతకల్లు, పెద్దవడుగూరు, తాడిపత్రి, యల్లనూరు, యాడికి మండలాలు, మధ్యస్థంగా ప్రభావితమైన విడపనకల్లు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లాలో భూగర్భ జలం సరాసరిగా 13 మీటర్లలో ఉందని, దానిని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించిన విధంగా 8 మీటర్ల కన్నా తక్కువ తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గురు శుక్రవారాల్లో అనంతపురం జిల్లాలో బలమైన గాలులు, ఉరుములు, మెరుపులు, వర్షం వచ్చే అవకాశం ఉందని వచ్చిన హెచ్చరికల నేపథ్యంలో జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రెస్ మీట్ లో డ్వామా పిడి సలీమ్ భాషా, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు
# తరగతులు ప్రారంభం



రాయదుర్గం, మేజర్ న్యూస్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏప్రిల్ 1 నుండే ద్వితీయ సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ టి.విజయలక్ష్మి తెలిపారు. ఈ మేరకు ఆమె గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రతియేటా ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు జూన్ 1 నుండి తరగతులు నిర్వహించేవారమని ఆమె తెలిపారు. అయితే ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండే ప్రారంభించి, మధ్యాహ్నం పూట భోజన వసతి కూడా కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యాకానుక ద్వారా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగులు కూడా అందించనున్నట్లు తెలిపారు. అదే విధంగా 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు మొదటి సంవత్సరం అడ్మిషన్లు ఈనెల 7వ తేదీ నుండి ప్రారంభించి, వెంటనే తరగతులు కూడా నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

## పంట పొలాన్ని పరిశీలించిన శాస్త్రవేత్తలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు ఆవులన్న గ్రామంలోని చాకలి మల్లికార్జున మొక్కజొన్న పొలాలను శాస్త్రవేత్తలు, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారి గురువారం పరిశీలించడం జరిగినది. గత వారం ఆవులన్న గ్రామానికి చెందిన మల్లికార్జున తన పొలంలో వేసిన మొక్కజొన్న పంట నాసిరకం విత్తనం వలన పంట సరిగా రాలేదని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పై స్పందించిన జిల్లా వ్యవసాయ అధికారి శాస్త్రవేత్తల బృందాన్ని పంట పరిశీలించడానికి నియమించారు. శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతు పొలాన్ని పరిశీలించారు. రైతు పొలంలోని మట్టి నీరు మరియు పంట యొక్క నమూనాల సేకరించి పూర్తి నివేదికను జిల్లా వ్యవసాయ అధికారి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మాధవి లత, లక్ష్మణ్ కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త చంగల్రాయుడు, కళ్యాణదుర్గం సహాయం వ్యవసాయ సంచాలకులు ఎల్లప్ప, మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ రైతులు మల్లికార్జున, కుళ్లాయప్ప, గ్రామ వ్యవసాయ అధికారి తులసి పాల్గొన్నారు.

## సత్యసాయి శతజయంతి వేడుకల సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



పామిడి,మేజర్ న్యూస్ : పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికు లుగా పనిచేస్తున్న మహిళ పారిశు ద్ధ కార్మికులకు స్థానిక సత్యసాయి సేవాసమితి వారు 39మందికి చీరలు పంచారు. అలాగే గ్రామ పంచా యతీ, ప్రభుత్వ వైద్యాశాల, వివిధ ఆలయాల్లో పనిచేస్తున్న మహిళలకు కూడా చీరలు పంచారు. ప్రభుత్వ వైద్యాశాల లోని రోగులకు అన్నదానం చేశారు. సత్యసాయి శత జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టామని, అసంఘం అధ్యక్షులు కె. విశ్వనాథ్, రాజేశ్వరి దంపతులు వారి స్వంత నిధులతో చీరలు పంచారు. సాయి చూపిన బాటలో నడవాలన్న సంకల్పంతో ఆయన భక్తులుగా అమలు చేస్తున్నామని, ప్రతి గురువారం వైద్యశాలలోని రోగులకు పాలు బ్రెడ్డు పండ్లు అల్పాహారం సంవత్సరం అంతా పంపిణీ చేస్తున్నామని, ఇప్పటికి మూడు సంవత్సరము లుగా రోగులకు పంపిణీ చేస్తున్నామన్నారు. పేదలసేవయే సత్యసాయి సేవగా భావిస్తున్నామని ఆ దంపతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులందరూ పాల్గొన్నారు

## వీర జవాన్ సుబ్బయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆర్డీఓ కేశవ నాయుడు



నార్పల, మేజర్ న్యూస్ : ఆర్మీ లో ల్యాండ్ మైన్ పేలి సహచర సైనికుల ప్రాణాలను కాపాడి ప్రమాదవశాత్తు మృతి చెందిన ఆర్మీ జవాన్ వివి సుబ్బయ్య భార్య లీలావతి, సుబ్బయ్య పిల్లలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు ఆర్డీఓ కేశవ నాయుడు పరామర్శించారు. తహశీల్దార్ అరుణకుమారి,ఇంఛార్జ్ ఎంపీడీఓ ఉమాదేవి,డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ మూర్తితో కలిసి జవాన్ సుబ్బయ్య కుటుంబ సభ్యులను కలిసి మాట్లాడి వారి కుటుంబ స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం నుంచి వీర జవాన్ సుబ్బయ్య కుటుంబానికి వచ్చే లబ్దిలను ఆయన కుటుంబానికి అందేవిధంగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారని తెలిపారు. ఆర్మీ నుండి రావలసిన నివేదికలు రాగానే సుబ్బయ్య భార్యా,పిల్లలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. సుబ్బయ్య భార్య లీలావతి తనకు ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆర్డీఓ తెలిపారు. పిల్లలను బాగా చదివించాలని సుబ్బయ్య భార్య లీలావతి కి ఆర్డీఓ కేశవ నాయుడు తెలియజేశారు. సుబ్బయ్య మామ రామకృష్ణ, కుటుంబ సభ్యులను ఆర్డిఓ పరామర్శించారు. ఆయనతో పాటు గాండ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రాము, వీఆర్వో రామాంజనేయులు,వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం
### పాల్గొన్న మండల అధికారులు, టిడిపి నాయకులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : గ్రామంలో ప్రతి ఒక్కరు తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా పోగు చేసి కార్మికులు అందించి సహకరించాలని ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఈవోఆర్డి నాగేశ్వర శాస్త్రి, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి శివరంజని గ్రామ ప్రజలను కోరారు. గురువారం ఎస్సీ కాలనీలోని ప్రజలకు చెత్త సేకరణ పై అవగాహన కల్పించి, అలాగే రోడ్లపై ఉన్న చెత్తను అధికారులు, నాయకులు ఊడ్చి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే కాలనీలో ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్తను పారిశుద్ధ కార్మికుల చేత సేకరించి సంపద సృష్టి కేంద్రాలు తరలించారు. కాలనీ ప్రజలతో మీ ఇంటి పరిసరాలను చెత్తాచెదారం లేకుండా, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రంగా ఉంచుకుంటే కలిగే లాభాల గురించి కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## కుప్పకూలిన షాపింగ్ మాల్ గోడ
### మనుషులు లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : అనంతపురం రూరల్ మండల పరిధి లోని కళ్యాణదుర్గం రోడ్డు పాపంపేట పంచాయతీలో నూతనంగా ప్రారంభి చిన జూడియో, స్టైల్ యూనియన్ షాపింగ్ మాల్ భవనం పై భాగం లోని రెండవ అంతస్తు నిర్మాణ దశలో ఉన్న గోడ గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి కుప్పకూలింది. వర్షం పడుతున్న సమయంలో ఆ ప్రాంతంలో మనుషులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ధ్వంసమైన గోడ శిథిలాలను రోడ్డుపై అడ్డుగా పడి ఉండడంతో జేసీబీతో తొలగించారు. ఆ ప్రాంతాన్ని టిడిపి నాయకులు, స్థానిక అధికారులు పరిశీలించారు.

## పిడుగుపాటుకు గురై మహిళ మృతి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండలం కదిరిపల్లి గ్రామం నందు బుట్ట ఇంద్రజ(23) పిడుగు పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఈ సందర్భంగా తహసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ ఇంద్రజ గురువారం పొలం నందు వ్యవసాయ పనులు చేస్తుండగా పిడుగు పడి మృతి చెందిందని తహసిల్దారు రమాదేవి తెలిపారు. ఇంద్రజకు భర్త బుట్ట వెంకటరమణ, ఒక కూతురు సంతానం కలరు.



### జోడు లింగాల సంగమేశ్వర స్వామి

# రథోత్సవం లగ్నపత్రిక

**స్వామి రథోత్సవం కార్యక్రమాలు ప్రారంభం...**

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు గ్రామం నందు మహా పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి రథోత్సవం వేడుకలు జరపడానికి ఆలయ అధికారులు గ్రామ పెద్దలు గురువారం సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగినది, ఈ సందర్భ, శ్రీ సంగమేశ్వర స్వామి వారికి లగ్న పత్రిక ప్రకటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాంగం అయ్యవారుశివ స్వామి లగ్న పత్రిక లోని విషయాలను గ్రామ పెద్దలకు ఆలయఅధికారులకుతెలియజేశారు,శ్రీరామనవమి పండుగ దినం నుండి శ్రీ జోడు లింగాల సంగమేశ్వరస్వామిరథోత్సవములోభాగంగా ఏప్రిల్ నెల6వ తేదీ నుండి"ఓబునాలు" ప్రారంభమై14 తేదీన వసంతాలు కార్యక్రమంతో సంగమేశ్వర స్వామి రథోత్సవాలు ముగుస్తాయి అని గ్రామం పెద్దలకు, భక్తాదులకు ఆలయ అధికారులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సాయి, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు,బాటవెంకటేష్, బొమ్మయ్య, రామ గౌని జయప్రకాష్ గౌడ్, శ్రీధర్ నాయుడు, గొల్ల వెంకటేష్ యాదవ్, అంకె బీమా, రాయమల్లు లింగమయ్య, కుక్కపల్లి వెంకటయ్య, అచ్చకోల సూరి, తప్పిట సంగప్ప, తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే, స్నాతకోత్సవ వేడుకలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** స్థానిక పివిన్టి కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాల గుంతకల్లు-2 నందు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ప్రీ ప్రైమరీ నుండి ఒకటవ తరగతికి 5వ తరగతి నుండి 6వ తరగతికి వెళ్లబోయే విద్యార్థులకు అర్హత పత్రాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ రావు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పిల్లలలో విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయని అవి పై తరగతులకు తోడ్పడతాయన్నారు. యూనివర్సిటీ స్థాయిలలో జరిగే స్నాతకోత్సవాన్ని ప్రాథమిక స్థాయిలో జరిపించడం బాగుందన్నారు. విద్యార్థుల అభివృద్ధికి కారకులైన, ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమానికి జోనల్ ఇంచార్జ్ సబితా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పిల్లలలో ఊహ శక్తి, సృజనాత్మకతను వెలికి తీసి స్వీయ క్రమశిక్షణ పాటించేటట్టు చూడాలన్నారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా విద్యార్థుల యొక్క వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ నాగభూషణం, పాఠశాల ప్రిన్సిపాల్ పురుషోత్తం, సి ఇంచార్జ్ ఖాదర్, ప్రైమరీ ఇంచార్జ్ హేమావతి, సౌందర్య, ప్రీ ప్రైమరీ అంజుమ్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హెచ్ఎన్ఎస్ఎస్, ఫేస్ వన్ పరిశీలించిన ఆర్డిఓ వసంత బాబు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో ఉన్న హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఫేస్ వన్ మెయిన్ ఛానల్ బ్యాలెన్స్ వర్క్ ను గురువారం ఆర్డిఓ వసంత బాబు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఛానల్ కాలువ వెడల్పు (బాండింగ్) పనులను పరిశీలించడం జరిగింది. ఆర్డిఓ వసంత బాబు వెంట తహసిల్దార్ షర్మిల హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులు ఉన్నారు.

### విశ్వామిత్రుడు యాగం జరిపిన

# అరణ్య ప్రాంతం..!

- కొండ చరియలపై నెలకొన్న ఆలూరు కోన క్షేత్రం
- కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారు శ్రీరంగనాధుడు..







**తాడిపత్రి మేజర్ న్యూస్ :** విశ్వామిత్రుడు యాగం జరిపిన అరణ్య ప్రాంతం తాడిపత్రి మండల పరిధిలో ఆరు కిలోమీటర్ల దూరంలో దట్టమైన అడవుల్లో నెలకొన్న ఆలూరు కోన క్షేత్రం. పురాణ కథ ప్రకారం కొండ చరియల పై నెలకొన్న ఆలూరు కోన క్షేత్రం 14వ శతాబ్దంలో పాలించిన ఎర్రమ్మ తిమ్మరాజు అనే రాజు ఈ ఆలయాన్ని నిర్మించారు. ఆలయంలో తాటకి కి మోక్షాన్ని ఇచ్చిన వైకుంఠవాసుడు శ్రీరాముడు కి కులదైవమైన శ్రీరంగనాథుని విగ్రహాన్ని ప్రతిష్టించారు. భక్తుల కోర్కెలు తీర్చే శ్రీ రంగనాథుడు పడమటి దిక్కున శిరస్సు ఉంచుకొని తూర్పు వైపు కాళ్లు పెట్టుకొని ఐదు శిరస్సులు నాగేంద్రుడి శేషశయనంపై పవళిస్తూ పాదాల వద్ద శ్రీదేవి, భూదేవి కూర్చున్నట్టుగా స్వామివారు దర్శనమిస్తారు. నాభియందు బ్రహ్మ సాక్షాత్కరిస్తాడు. ఈ క్షేత్రం నందు శయనించిన శ్రీ రంగనాథుడి విగ్రహం నల్ల రాతితో చెక్కిన విగ్రహం. వైష్ణవ గురువైన శ్రీ రామానుజల వారు గర్భగుడికి నైరుతి బాగాన దర్శనమిస్తారు.

### అందమైన ప్రకృతిలో స్వామివారి దర్శనం

అందమైన ప్రకృతిలో స్వామివారి దర్శనం ఆనందకరంగా భక్తులను ఆస్వాదిస్తుంది. ఆలయ ప్రవేశంలో విశాలమైన వసారా చివర బలిపీఠం, ధ్వజస్తంభం, గరుడ భగవాన్ సన్నిధి ఉంటుంది. గరుడ భగవాన్ శ్రీ రఘునాథుని సేవలో నిరంతరం తన్మయత్వంతో ఉన్నట్టుగా దర్శనమిచ్చే విగ్రహం. అలాగే గరుడ భగవాన్ ఎదుట ఒక మండపం తరువాత గర్భగుడి నందు భక్తుల కోరికలు తీర్చే శ్రీ రంగనాథుడు స్వామి వారి దర్శనం. బయటి ప్రకారంగా వరుసగా శంకు,చక్రాలు దర్శనమిస్తాయి. దర్శనం అనంతరం కోన అడవిలో ఉన్న పక్షుల రకరకాల చప్పుళ్ళు చెవులకు సంగీతాన్ని విన్నంత ఆనందంగా ఉంటుంది. ఆలయలో వాయువ్య దిశలో దరిదాపులకు వెళ్ళినప్పుడు జలపాతం సవ్వళ్ళు మంద్రం గా వినిపిస్తాయి. నిత్యము పారే ఈ జలపాతం లో భక్తులు స్నానం చేసి స్వామివారిని దర్శించుకుంటారు. ఈ పారే జలపాతాన్ని కోనేరుగా పిలుస్తారు. ప్రక్కనే శ్రీ కోన ఆంజనేయస్వామి భక్తులకు దర్శనం ఇస్తారు. పచ్చని చెట్ల మధ్యన ప్రశాంత వాతావరణంలో ప్రకృతి సౌందర్యంతో ఆలయ పరిసరాల లో శ్రీరంగనాథుని దర్శనం ఆనందకరంగా ఉంటుంది. ప్రతి సంవత్సరం చైత్రమాసంలో బ్రహ్మోత్సవాలు, ధనుర్మాసంలో విశేష పూజలు జరుగుతాయి. శ్రీరాముడి కుల దైవమైన శ్రీ రంగనాథుడే ఈ ప్రాంతంలోని ప్రజలకు ఇష్ట దైవంగా బాసిల్లుతున్నాడు.

### క్షేత్రానికి ప్రయాణం

తాడిపత్రి నుండి ఆరు కిలోమీటర్ల దూరంలో ఆలూరు గ్రామానికి దగ్గరలో ఆలూరు కోన క్షేత్రం ఉన్నది. ఆర్టీసీ బస్సు సౌకర్యం కలదు. కోర్కెలు తీర్చే స్వామివారి దర్శనానికి ముడుపులు చెల్లించడానికి రాష్ట్రంలో పలు దిక్కుల నుంచి భక్తులు తరలి వస్తుంటారు.పచ్చని వాతావరణంలో ఆలయంలోని శ్రీరంగనాథుని దర్శిద్దాం స్వామివారి అనుగ్రహం పొందుదాం.

### 6 నుండి రంగనాథుడి బ్రహ్మోత్సవాలు

ఈనెల ఏప్రిల్ 6 నుండి ఆలూరు కోన శ్రీ రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల నిర్వహణలో భాగంగా 6న బ్రహ్మోత్సవాలు అంకురార్పణ, 7న సింహ వాహన సేవ, 8న శేష వాహన సేవ, 9న హనుమద్ వాహన సేవ, 10న గరుడ వాహన సేవ, 11న గజవాహన సేవ, 12న కళ్యాణోత్సవం, రథోత్సవం 13న అశ్వ వాహన సేవ, 14న తీర్థవారది బ్రహ్మోత్సవాలు 9 రోజులగా కన్నుల పండుగగా జరుగుతున్నాయి. అలాగే బ్రహ్మోత్సవాలు, స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యవంతమైన ఏర్పాట్లను జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు ఆలయ ఈవో రామాంజనేయులు, కమిటీ సభ్యులు తిరుపాల్ రెడ్డి తెలిపారు.



రాదమ్మ, చంటిపిల్ల తల్లి, ఓబుళాపురం

# మసిబారుతున్న గ్రామాలు

మొదటి పేజీ తరువాయి

తన పొలంలో వేసుకున్నా, గ్రామానికి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన ఆయన పట్టించుకోవడం లేదు. అలాగే గ్రామ పరిసర ప్రాంతాల్లో మరిన్ని క్రషర్లు ఉన్నాయి. వాటి నుండి వెలువడే దుమ్ము, దూళి వల్ల రోగాల బారిన పడి ఊర్లు విడవాల్సిన దుస్థితి ఏర్పడుతోందని ఓబుళాపురం గ్రామ మహిళలు ఆవేదన చెందుతున్నారు. కనీసం బయట తిండి గింజలు, మిర్చి, వడియాలు లాంటివి కూడా ఎండ పెట్టుకునే అవకాశం లేదని, బట్టలు కూడా ఆరేయలేని పరిస్థితి దాపురించిందని వాపోతున్నారు. దుమ్ము, దూళి నోట్లోకి పోయి ఆస్తమా, దగ్గు లాంటి రోగాలు వస్తున్నాయని చిన్న పిల్లల పరిస్థితి చెప్పనలవి కాదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ము, దూళి వల్ల రోగాల బారిన పడి జీవనం చేయలేక, చాలామంది సరిహద్దున ఉన్న కర్నాటకలోని బళ్లారికి మకాం మార్చాల్సి వస్తోందంటున్నారు. ఎన్ని సార్లు అధికారులకు చెప్పినా, రాజకీయ నాయకులకు చెప్పినా మా గోడు వినడం లేదని మహిళలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణం, స్వచ్ఛమైన గాలి వస్తాయనేది ఎంత వాస్తవమో... మా పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉందనేది కూడా అంతే నిజమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబందించిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని ఆరోపిస్తున్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, ఇతర జిల్లా శాఖల ఉన్నతాధికారులు మా గ్రామాన్ని సందర్శించి మా అవస్థలు కళ్లారా చూడాలని ఓబుళాపురం గ్రామ మహిళలు, చిన్నపిల్లల తల్లులు, ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

### పథకాలు వద్దు. దుమ్ముధూళి రాకుండా కాపాడండి చాలు :

**రాధమ్మ, ఓబుళాపురం కాపురస్తురాలు**

పరిశ్రమలు, క్రషర్ల నుండి వెలువడే దుమ్ముదూళితో ఆరోగ్యాలు పాడవుతున్నాయి. చిన్న పిల్లల పరిస్థితి అయితే మరీ ఘోరంగా ఉంది. పండుగల పూట ఇల్లు కడగాలంటే దేవుడు కనబడుతున్నాడు. దుమ్ము దూళిని శుభ్ర పరచుకోలేక ఎందుకు వస్తాయా? ఈ పండుగలు అనిపిస్తుంది. మాకు ప్రభుత్వం పథకాలు ఇవ్వక పోయినా పరవాలేదు. పరిశ్రమలు, క్రషర్ల నుండి దుమ్ము, దూళి రాకుండా మమ్మల్ని కాపాడాలని వేడుకుంటున్నాం. లేదంటే దుమ్ము, దూళి కి తట్టుకోలేక గ్రామాలు వదిలి వెళ్లమంటే వెళ్లిపోతాం. మిద్దె పైన బట్టలు కూడా ఆరేసుకోలేని పరిస్థితి కూడా లేదు మాకు. మీకు దణ్ణం పెట్టి అడుగుతున్నాం.. అధికారులూ... మా మొర ఆలకించి, దుమ్ము, దూళి లేకుండా ప్రశాంతంగా జీవించే హక్కు కల్పించండి.

### విజయగౌడ క్రషర్ నుండి గ్రామాలను కాపాడండి :

**బీబీఆర్ బసవరాజు, రైతు, ఓబుళాపురం గ్రామం, డి.హీరేహాళ్ మండలం.**



స్పాంజేరియన్ల నుండి డస్ట్, వేస్ట్ మెటీరియల్ తెచ్చి మిని ఫ్యాక్టరీలాగా నడుపుతున్నారు. దీనివల్ల గత ఏడేళ్లుగా దుమ్ము, దూళి వ్యాపించి గ్రామంలో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే దౌర్జన్యం చేస్తున్నారు. ఈ క్రషర్ ను వెంటనే బంద్ చేసి, గ్రామంలో మహిళలు, చిన్నపిల్లల ఆరోగ్యం కాపాడాలి. ఈ దుమ్ము దూళి వల్ల చాలామంది గ్రామం వదిలి బళ్లారికి వెళ్లిపోయారు. తాను ఒక్కడు బ్రతకడం కోసం గ్రామ ప్రజలందరినీ బాధపెడుతున్నారు. కావున రెవెన్యూ అధికారులు గాని, కాలుష్య నివారణ అధికారులు గాని స్పందించి విజయగౌడ క్రషర్ ను బంద్ చేయించి, ప్రజల ప్రాణాలను కాపాడాలని గ్రామస్థులంతా కోరుతున్నాం. ఈ మేరకు గురువారం తహసీల్దార్ కు వినతి పత్రం కూడా ఇచ్చాము.

## సిద్దరాంపురం కొండాపురం రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: బుక్కరాయసముద్రం మండలం లోని సిద్దారం పురం కొండాపురం రహదారి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత పసపల శ్రీరామ్ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పసపల శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గం శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి తమ పార్టీకి ప్రథమ లక్ష్యం అని, రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతర కృషి చేస్తామని తెలిపారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అభివృద్ధి పనుల పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో గ్రామాల అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటామని పసపల శ్రీరామ్ రెడ్డి హామీ ఇచ్చారు.

## మహిళా శక్తి యాప్‌ను మహిళల మొబైల్‌లో డౌన్లోడ్ చేయించాలి : డిఎస్పి మహేష్



హిందూపురం మేజర్ న్యూస్ :- పట్టణంలో మునిసిపాలిటీలో ఉన్న మహిళా పోలీసులకు మహిళ శక్తి యాప్ గురించి అవగాహన కల్పిస్తూ గురువారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో మహిళా పోలీసులతో డిఎస్పి మహేష్ సమావేశం నిర్వహించారు. ఈ యాప్ పై ప్రతి మహిళకు అవగాహన కల్పించి అదేవిధంగా ప్రతి స్మార్ట్ మొబైల్ లో కూడా ఇన్స్టాల్ చేయించాలని తెలిపారు. ఈ యాప్ వల్ల మహిళలకు రక్షణతో పాటు ఆపదలో ఉన్న వారికి వెంటనే పోలీసులు రక్షించేందుకు మీ మొబైల్‌లో ఈ ఆప్ ఉంటే ఎంతో ఉపయోగపడుతుందని డీఎస్పీ మహేష్ మహిళా పోలీసులకు నిర్దేశించారు. ఈ సందర్భంగా సిఐ లు ఆంజనేయులు,రాజగోపాల్ నాయుడు,కరీం మాట్లాడుతూ మహిళా రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడు కృషి చేసేందుకు మహిళా శక్తి యాప్ ను పర్యవేక్షించేందుకు స్పెషల్ టీం అందుబాటులో ఉంటారు కావున వారితో మహిళా రక్షణ కోసం పోలీసులందరూ ఎంతో బాధ్యతగా పనిచేయాలని సిఐలు తెలిపారు.

## గంజాయి కేసులో ఐదుగురు అరెస్ట్

### - 2 ద్విచక్ర వాహనాలు,600 గ్రాముల గంజాయి స్వాధీనం



హిందూపురం మేజర్ న్యూస్:- పట్టణంలో గంజాయి సేవిస్తూ, గంజాయి సరఫరా చేస్తున్న ఐదు మంది గంజాయి ముఠా సభ్యులు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రెండు ద్విచక్ర వాహనాలు 600 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి మహేష్ గురువారం సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ హిందూపురం పట్టణంలో గుర్తుతెలియని వ్యక్తులు గంజాయి అమ్ముతున్నారని పక్కా సమాచారంతో హిందూపురం సబ్ డివిజన్ పోలీసుల ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పట్టణంలో గంజాయి అమ్ముతున్న ఐదు మంది ముఠా సభ్యులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పి మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, ఖరీమ్, జనార్ధన్, ఎస్సై శ్రీధర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు దుస్తుల పంపిణీ

పామిడి. మేజర్ న్యూస్ పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న మహిళ పారిశుద్ధ కార్మికులకు స్థానిక సత్యసాయి సేవాసమితి వారు 39మందికి చీరలు పంచారు. అలాగే గ్రామ పంచాయతీ, ప్రభుత్వ వైద్యాశాల, వివిధ ఆలయాల్లో పనిచేస్తున్న మహిళలకు కూడా చీరలు పంచారు. ప్రభత్వ వైద్యాశాల లోని రోగులకు అన్నదానం చేశారు. సత్యసాయి శత జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టామని, అసంఘం అధ్యక్షులు కె. విశ్వనాధ్, రాజేశ్వరి దంపతులు వారి స్వంత నిధులతో చీరలు పంచారు. సాయి చూపిన బాటలో నడవాలన్న సంకల్పంతో ఆయన భక్తులుగా అమలు చేస్తున్నామని, ప్రతి గురువారం వైద్యశాలలోని రోగులకు పాలు బ్రెడ్డు పండ్లు అల్పాహారం సంవత్సరం అంతా పంపిణీ చేస్తున్నామని, ఇప్పటికి మూడు సంవత్సరములుగా రోగులకు పంపిణీ చేస్తున్నామన్నారు. పేదలసేవయే సత్యసాయి సేవగా భావిస్తున్నామని ఆ దంపతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులందరూ పాల్గొన్నారు.

## రైతు పొలాల సందర్శన



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మేలైన వ్యవసాయ యాజమాన్య పద్ధతులు కోసం గురువారం నల్లమాడ వ్యవసాయ, అనుబంధ ఉత్పత్తిదారుల (ఎంఎసిఎస్), . ద్వారా ఏపీ ఎస్ఓపిఎస్సి కి నమోదు చేయబడిన మండలంలోని జెగ్రికుంటపల్లి గ్రామానికి చెందిన ఐదు మంది రైతు పొలాలను గురువారం సీఈవో, ఎఫ్ పి ఓ ఈశ్వరయ్య, సత్య సాయి జిల్లా అధికారి వెంకటేష్ లు పరిశీలించారు. రైతులు రసాయన ఎరువులు పురుగు మందులు సిఫార్సు మేరకు మాత్రమే వాడాలని సూచించారు. పురుగు మందుల అవశేషాలు పరీక్షల నిమిత్తం విత్తన నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, నల్లమాడ వ్యవసాయ అధికారి శంకర్ నాయక్, వివి ఏ శ్రావణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి పన్నులను వందశాతం వసూలు చేయాలి

## - రాచానుపల్లి పంచాయతీ కార్యాలయం తనిఖీలో డిపిఓ నాగరాజు నాయుడు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాచానుపల్లి పంచాయతీలో ఇంటి పన్నులను మరో పది రోజుల్లో వంద శాతం వసూలు చేయాలని డిపిఓ నాగరాజు నాయుడు పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీని ఆదేశించారు. గురువారం ఆయన రాచానుపల్లి పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసి ఇంటి పన్నుల వసూలు, సర్వేల గురించి పంచాయతీ కార్యదర్శి రఫీ ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిపిఓ నాగరాజు నాయుడు మాట్లాడుతూ పంచాయతీలో ఇంటి పన్నుల వసూలు వేగం పెంచాలని, ప్రతి ఇంటికి ఉద్యోగులు వెళ్లి తప్పనిసరిగా కట్టించాలని సూచించారు. మరో 10 రోజులు కూడా గడువు పొడిగించామని, పన్నుల వసూళ్ళ లో అలసత్వం వహించవద్దని పంచాయతీ ఉద్యోగులను సూచించారు. అదేవిధంగా పంచాయతీని పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి వీధిలోనూ కార్మికులు ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ తప్పనిసరిగా చేయాలని సూచించారు.

### చలివేంద్రాన్ని ప్రారంభించిన డిపిఓ

రాచానుపల్లి గ్రామ పంచాయతీలోని ప్రధాన రోడ్డుపై ఏర్పాటుచేసిన



చలివేంద్రాన్ని డిపిఓ నాగరాజు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి ప్రజలకు తాగునీరు అందించారు. ఆయన మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభం కావడంతో ఎండ వేడికి తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకూడదని, ప్రతి పంచాయతీ లోనూ సురక్షిత త్రాగునీటితో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలు తప్పకుండా చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచానుపల్లి సర్పంచ్ బండ్ల అంజి యాదవ్, ఎంపీటీసీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర రైతు సదస్సు కరపత్రాల విడుదల



పుట్లూరు,మేజర్ న్యూస్ : పుట్లూరు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ సమీపంలో హార్టికల్చర్ రాష్ట్ర సదస్సు కరపత్రాలను రైతుసంఘం ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వీటి రామాంజనేయులు, రైతుసంఘం మండల కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్ ,రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎన్.గోపాల్ కృష్ణ చంద్రశేఖర యాదవ్ లు మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాలలో పండ్ల తోటల పెంపకాన్ని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం హామి ఇచ్చిందని తెలిపారు. అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ చేయడానికి విస్తృతంగా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 8న అనంతపురం జిల్లా కేంద్రంలోని జెడ్పీ హాల్ లో జరిగే రాష్ట్రస్థాయి హార్టికల్చర్ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చిన్న కృష్ణుడు యాదవ్, చంద్రశేఖర యాదవ్, నాయకులు వెంకటరాముడు, అంకిరెడ్డి, ఓబుళ్ రెడ్డి,చిన్న కుళ్ళాయప్ప, సురేష్ రెడ్డి,కేశవరెడ్డి, కాటమయ్య, సుబ్బారాయుడు పాల్గొన్నారు.

## రాజకీయ ఆధిపత్య పోరులో బీసీలు బలి పశువులు

### లింగమయ్య హత్య కారకులను కఠినంగా శిక్షించాలి



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:- రాజకీయ ఆధిపత్య పోరు కోసం బీసీలను బలి పశువులుగా మారుస్తున్నారని రాయలసీమ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు కొట్టాల శ్రీరాములు పేర్కొన్నారు. గురువారం సాయి ఆరామంలో బిసి నేతలతో కలిసి ఆయన మాట్లాడుతూ రామగిరి మండలం పాపిరెడ్డి పల్లెలో కురుబ లింగమయ్య ఓ పార్టీకి కార్యకర్తగా ఉన్నాడని కొందరు వ్యక్తులు ఆయన పై మూకుమ్మడిగా దాడి చేసి దారుణంగా హత్య చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలపై దాడులు మానుకోకపోతే వైసీపీకి పట్టిన గతే అధికార పార్టీకి తప్పదని హెచ్చరించారు. లింగమయ్య హత్య ఘటనపై మాజీ మంత్రి పరిటాల సునీత, ప్రస్తుత మంత్రి సవిత సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీలు కతీతంగా కురుబలు బోయలు ఏకమైతే రాయలసీమలో ఇటువంటి దాడులకు ఉసిగొల్పుతున్న రాజకీయ పార్టీ నేతలకు శాశ్వతంగా సమాధి కడతామని హెచ్చరించారు. పోలీసులను నిష్పక్షపాతంగా ఈ ఘటనపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం లింగమయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి వెంకటరాముడు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నపూస రొషి రెడ్డి భారత పారా త్రో బాల్‌లో రజత పతకం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : మార్చి 28 నుండి 30 వరకు కంబోడియా దేశంలో నిర్వహించిన మొట్ట మొదటి ఆసియా పారా త్రో బాల్ జట్టు కి అనంతపురం పట్టణం నుండి వెన్నపూస రొషి రెడ్డి భారత త్రో బాల్ జట్టు కి ఎంపికై భారత దేశం తరపున రజత పతకం సాధించారు అని అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ఆల్బర్ట్ ప్రేమ్ కుమార్ గారు ప్రకటించారు. రజత పతకం కొరకు భారత జట్టు మరియు మలేషియా పారా త్రోబాల్ జట్టు తలపడ్డాయి. మొదటి 3 రౌండ్లలో భారత త్రోబాల్ జట్టు విజయం సాధించి రజత పతకం సాధించింది,ఈ టోర్నీలో ఎనిమిది దేశాలు పాల్గొన్నాయి. కంబోడియా మొదటి స్థానం శ్రీలంక రెండవ స్థానం భారత దేశం కి మూడవ






స్థానం లభించింది. జిల్లా కలెక్టర్ , ప్రభుత్వము ఉద్యోగ అవకాశం ఆర్థిక సహాయం అందించాలన్నారు.

## సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం కళ్యాణదుర్గం రోడ్డు పిల్లిగుండ్ల కాలనీ సమీపంలో ఉన్న సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నర్సరీ నుండి యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పిల్లి గుండ్ల కాలనీ పంచాయతీ సర్పంచ్ తేజస్విని, బిల్లా చంద్రమౌళి లు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సెయింట్ ఆన్స్ పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు మంచి క్రమశిక్షణ కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడానికి పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. సెయింట్ - ఆన్స్ ప్రిన్సిపల్ సిస్టర్ సెల్వా మేరీ ఆధ్వర్యంలో చిన్నారులు వేష , నృత్య ,నాటక రూపాలతో ప్రాంగణముకు విచ్చేసి తమ మాటలతో ఎంతగానో అలరించారు. చిన్నారులు అభ్యసించిన చదువును ఎంతో



చక్కగా ముద్దు ముద్దు మాటలతో ఉపన్యాసించారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ క్యాప్ ,మెడల్స్ , అభినందన పత్రం ను ప్రిన్సిపాల్ సిస్టర్ సెల్వ మేరీ అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహిస్తాం

**-ఆలయ ఈవో వెంకటేశులు,**
**ఆలయ అడహాక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మే నెలలో నిర్వహించబోయే బ్రహ్మోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో వెంకటేశులు, అడహాక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉభయ దాతలు, సేవాకర్తలు, తదితర ప్రముఖుల నడుమ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో తేరు పండుగతో పాటు మిగిలిన కార్యక్రమాల వివరాలతో చర్చించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మే 10వ తేదీన రథోత్సవ వేడుకలు ఉంటాయని, ఈ సమావేశంలో పాల్గొన్న వారి సలహాలు సూచనలు కూడా స్వీకరించడం జరిగిందని తెలిపారు. బ్రహ్మోత్సవ వేడుకలు ఎక్కడ ఎటువంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా, భక్తాదుల కోరిక మేరకు వైభవంగా నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. బ్రహ్మోత్సవాల వేడుకలకు తగిన ఏర్పాట్లు, పాటించాల్సిన విధి విధానాలు, ఆనవాయితీగా ఆగమ శాస్త్రం ప్రకారం పూజా కార్యక్రమాలు తదితర వాటి గూర్చి కూడా సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. బ్రహ్మోత్సవ వేడుకలకు దాతల యొక్క సహాయ సహకారములు కూడా కావాలని సమావేశంలో నిర్ణయించడం జరిగిందన్నారు. మే నెలలో బ్రహ్మోత్సవ వేడుకల ఏర్పాట్లు కార్యక్రమాలు ప్రారంభమవుతాయని వారు స్పష్టం చేశారు. అందరి ఆమోదంతో బ్రహ్మోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్చకులు కూడా ఈ వేడుకల విషయంలో సలహాలను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపాలెం హరి ప్రసాద్, జింక రామాంజనేయులు, తలారి వరప్రసాద్, శ్యామ్ కుమార్, పొరాళ్ల పుల్లయ్య, బండ్లపల్లి రంగనాథ్, తేరు ఏమంటసేవా కమిటీ అధ్యక్షులు శ్రీనివాసులు, తేరు సేవాకర్తలు, గజనాన్యం పట్టుసాలే సంఘం, బ్రాహ్మణ సంఘం తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం బార్ అసోసియేషన్ నూతన కమిటీని సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఎంపిక చేశారు. ధర్మవరం కోర్టులోనున్న బార్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం నూతన కమిటీని ఎంపిక చేశారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పదవికి న్యాయవాదులు డీఎల్ఎన్ మూర్తి, కెసి చంద్రమౌళిలు పోటీపడ్డారు. సీనియర్ న్యాయవాదులు వారిద్దరి మధ్య ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో మొత్తం 67 ఓట్లు పోలవగా డీఎల్ఎన్ మూర్తికి 36 ఓట్లు పడగా కెసి చంద్రమౌళికి 31 ఓట్లు వచ్చాయి. దీంతో 5 ఓట్ల మెజారిటీతో డీఎల్ఎన్ మూర్తి ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించాడు. అనంతరం నూతన కమిటీని సీనియర్ న్యాయవాదులు ఎంపిక చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎంఏ ఖరీమ్, ప్రధాన కార్యదర్శిగా డీఎల్ఎన్ మూర్తి, ఉపాధ్యక్షుడుగా నూర్ మహమ్మద్, సహాయ కార్యదర్శిగా బాలసుందరి, కోశాధికారిగా అబ్దుల్ సాబ్, కమిటీ సభ్యులుగా కెఎం రేష్మ, శివకుమార్, మోహన్ ప్రసాద్, నరసింహమూర్తి, పెద్దన్న, బాబా ఫక్రుద్దీన్, ప్రసాద్, మణికంఠలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు సీనియర్, జూనియర్ న్యాయవాదులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఖరీమ్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రధాన కార్యదర్శి డీఎల్ఎన్ మూర్తి మాట్లాడుతూ ఏడాదిపాటు న్యూస్ పేపర్, తాగునీటి వసతిని బార్ అసోసియేషన్ కి ఉచితంగా తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారు.

## ఎంఈఓ- 1 గా బాధ్యతలు తీసుకున్న శైలజ



**రామగిరి మేజర్ న్యూస్ :** మండలానికి మండల విద్యాశాఖ అధికారిగా శైలజ గురువారం బాధ్యతలు తీసుకున్నారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న శైలజకు మండల విద్యాశాఖ అధికారి 2 శ్రీనివాసులు పుష్పగుచ్ఛంతో స్వాగతాన్ని పలికి అభినందనలు తెలియజేశారు. అలాగే ఎంఆర్సి సిబ్బంది కూడా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యాశాఖ అధికారి శైలజ మాట్లాడుతూ మండలంలోని విద్యార్థులు క్రమశిక్షణ చాలా విలువైనది ఆ తర్వాత చదువు అని మెనూ తప్పక పాటించాలని , అలాగే ప్రతి పాఠశాలలను నేను తనిఖీ చేస్తాను అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్సి సిబ్బంది రాజు, ఆజాద్, సి ఆర్ పి ముత్యాలప్ప, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భూ సర్వేపై ర్యాలీ



**రామగిరిమేజర్ న్యూస్:** రాప్తాడు నియో జక వర్గం రామగిరి మండ లం ఎం సి పల్లి పంచా యతీ గ్రామం లో గురు వారం మండల డిప్యూ టీ తాసిల్దార్ నరేష్ బాబు ఆధ్వర్యం లో సమగ్ర భూ రీసర్వే ప్రోగ్రాం ను ప్రారంభించారు. అలాగే గ్రామ సభను కూడా ఏర్పాటు చేశారు. ఈభూ రీ సర్వే ప్రోగ్రాం కు సంబంధించి ర్యాలీలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్యాముల్ బాబు మండల సర్వేయర్ పద్మ మరియు విఆర్ఓ సచివాలయ సిబ్బంది మరియు పంచాయతీ టీడీపీ నాయకులు , రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో అనంతపురం వైద్య కళాశాల



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** అనంతపూర్ వైద్య కళాశాల అన్ని రంగాల్లో ముందడుగు వేస్తూ అటు విద్యార్థులకు విద్యా బోధనలు పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్ల యొక్క తోడ్పాటు అయితేనేమి ,యూజీ మరియు పీజీ విద్యార్థులను అభివృద్ధి , నాలెడ్జ్ సముపార్జన దిశగా ఇక్కడ అధ్యాపకులు మరియు ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు ఆధ్వర్యంలో అన్ని రకాల చర్యలు కొనసాగపడుతున్నాయి. ఈ మాటాలిటీ మీటింగ్లో అనంతపురం వైద్యశాలలో గత నెల చనిపోయిన వారిలో ముగ్గురు పేషంట్ల వ్యాధి,వైద్యం గురించి కులం కుశంగా వాళ్ళ వ్యాధి గురించి చర్చించటం జరుగుతుంది. భవిష్యత్తులో ఇటువంటి జబ్బులు ఉన్న పేషెంట్లు మన హాస్పిటల్ కు మన కళాశాలకు వచ్చినప్పుడు ఏ విధమైన వైద్యం అందించాలని దశ దిశ మార్గ నిర్దేశకాలు కూడా ఇక్కడ మేము చర్చించడం జరుగుతోంది ప్రతినెలా వీటిలో యాక్టివ్ గా వీటిలో ఆక్టివ్ గా పార్టిసిపేట్ చేసిన డాక్టర్ శంషాద్ బేగం గైనకాలజీ డాక్టర్ నవీన్ కుమార్ లను ప్రిన్సిపాల్ డాక్టర్స్ మాణిక్యరావు అభినందించి సన్మానించడం జరిగింది. వీరితోపాటు ఈ యొక్క కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ప్రొఫెసర్లు డాక్టర్ బి శ్రీనివాస్ గారు డాక్టర్ శరవన్ సోనియా డాక్టర్ రామస్వామి నాయక్ డాక్టర్ ఆత్మరామ్ డాక్టర్ శివ శంకర్ నాయక్ తదితరులను అభినందించడం జరిగినది. ఈ రకమైన సమావేశాలు చర్చా వేదికలు గతంలో ఈ కళాశాలలో ఉండేటివి కాదు మేము డాక్టర్ మాణిక్యరావు ఈ కళాశాలకు వచ్చిన తర్వాత ఎంతో నాలెడ్జ్ ను విజ్ఞానము మేలుకు వలను నేర్చుకున్నామని వైద్యులు వైద్య విద్యార్థులు యొక్క కృషిని తోడ్పాటును మరొకసారి అభినందించి సంతోషాన్ని వ్యక్తం చేశారు

## రూ.23.22లక్షలకు గోరంట్ల వారపు సంత వేలం

**-స్టాండ్ ఫీజు, ఒక జే ఆర్ వై రూముకు వేలం వాయిదా**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల గ్రామ పంచాయతీ కార్యలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాట కార్యక్రమంలో వారపు కూరగాయల మార్కెట్ కు సంబంధించి రుషభ దేవుడు 2025 – 26 కు సంబంధించి 23 లక్షల 22 వేలకు పాడారు. గత ఏడాది 22 లక్షల 3 వేలకు 8 నెలలకు పాడారు. అలాగే స్టాండ్ ఫీజు మరియు ఒక జే ఆర్ వై రూముకు వేలం వాయిదా పడింది. ఆరు జే ఆర్ వై రూములకు సంబంధించిన వేలం పాటలు పూర్తి చేశారు. అలాగే స్టాండ్ ఫీజుకు సంబంధించి వేలం పాటలు మళ్ళీ ప్రకటిస్తామని కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజ నాగే నాయక్, వార్డు సభ్యులు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు హెచ్చరికలు జారీ

**-టూ టౌన్ సిఐ రెడ్డప్ప**



**ధర్మవరం , మేజర్ న్యూస్ :** పట్టణంలోని వైయస్సార్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, కేతిరెడ్డి కాలనీ, ఎల్–1, ఎల్–2, ఎల్ –3, ఎల్ –4 కాలనీలలో టూ టౌన్ సీఐ రెడ్డప్ప కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలో ఉండే రౌడీషీటర్లకు అనుమానితులకు గట్టిగా హెచ్చరికలు సీఐ జారీ చేశారు. అనంతరం ప్రతి ఇంట ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇళ్లల్లో మారణాయుధాలు, బాంబులు, ఇతరత్రా ఆయుధాలు ఏమైనా ఉన్నాయన్న అనుమానంతో క్షుణ్ణంగా పరిశీలించారు. కాలనీలో ప్రజలంతా కూడా చట్టపరంగా జీవించాలని, కొత్త వ్యక్తులు ఎవరైనా అగుపడితే స్టేషన్ సమాచారం ఇవ్వాలని తెలిపారు. సచివాలయాలలో మహిళా పోలీసులు ఉంటారని, వారికి ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఇవ్వగలిగితే, వారు మా టేషన్కు సమాచారాన్ని అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరుగురు జూదరులు అరెస్ట్... వన్ టౌన్ సీఐ

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గాంధీనగర్ రైల్వే కింద వంతెన సమీపంలో బుధవారం రాత్రి జూదమాడుతున్న ఆరుగురు ను అరెస్టు చేసి కోర్టుకు తరలించడం జరిగిందని వన్ టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. అనంతరం వారి వద్ద నుంచి రూ.5,240 నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. పేకాట, మట్కా, జూదం లాంటివి చట్టపరమైనవి కావని, ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే వన్ టౌన్ పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి పేరును గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## చలో విజయవాడ కార్యక్రమంనకు పారిశుద్ధ్య కార్మికులకు అనుమతి ఇవ్వండి

**- సిఐటియు నాయకులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** చలో విజయవాడ కార్యక్రమమునకు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ జె వి రమణ, కో కన్వీనర్ టి అయుబ్ ఖాన్, కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఏం. బాబు, ముకుంద, లక్ష్మి ఓబులేసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఆప్కాస్ పద్ధతిని రద్దు చేసి, కాంట్రాక్టు విధానం అమలు చేయాలనే ఆలోచనలను విరమించుకోవాలని, అలాకాని పక్షంలో కార్మికులకు రెగ్యులర్ చేయాలన్నారు. ఇప్పటికే కార్మికులకు కనీస వేతనాలు అమలు కాక అనేక విధాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నారని, కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, చనిపోయిన కార్మిక కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించక పోవడంతో వారు అనేక ఇబ్బందులకు గురవుతుంటే, ఇప్పుడేమో పుండు మీదకారం చల్లినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ పద్ధతిని రద్దుచేసి, కాంట్రాక్ట్ విధానాన్ని అమలు చేస్తామని చెప్పడం కార్మికులకు మరింత నష్టం కలిగించే విధంగా ఉన్నదని, రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి దుర్మార్గపు కాంట్రాక్టు విధానాల్ని వెంటనే విరమించుకోవాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్మికులు రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మాత్యులకు వినతి పత్రం ఇవ్వడం కోసం విజయవాడ వెళ్లడానికి అనుమతి ఇవ్వాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవులు, ప్రసాద్, ఓబులప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మత రాజకీయాలు మానుకోవాలి

- వక్ఫ్ సవరణ చట్టం వెనక్కి తీసుకోవాలి - ముస్లింలను ముఖ్యమంత్రి మరోసారి నయవంచనకు గురి చేశారు
- రాష్ట్రంలో ముస్లింలకు అండగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి - సమావేశంలో వైసిపి కదిరి సమన్వయకర్త మక్బూల్ అహ్మద్



కదిరి టౌన్, మేజర్ న్యూస్: తాము సెక్యులర్ వాదులమని పేర్కొంటూ ముస్లిం ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చాక నట్టేట ముంచడం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ లకు తగదని, వక్ఫ్ సవరణ బిల్లుకు పార్లమెంటు లో మద్దతు పలకడం పై కదిరి వైసిపి సమన్వయకర్త బిఎస్ మక్బూల్ అహ్మద్ తప్పుపట్టారు. గురువారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ భాషా మాట్లాడారు. టిడిపి జనసేన పార్టీలు వక్ఫ్ సవరణ చట్టం బిల్లు కు మద్దతు పలకడం ఏ ఒక్క ముస్లిం సామాజిక వర్గం క్షమించదని, భవిష్యత్తులో ఈ పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలను అణగదొక్కే ప్రయత్నం చేస్తుందని ఆరోపిం చారు. మరోవైపు వక్ఫ్ ఆస్తులు కాజేసేందుకు నరేంద్ర మోదీ సారథంలోని కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగానే ఈ బిల్లును తెచ్చిందని ఆరోపించారు. లోక్ సభలో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం తెలపడం ముస్లిం సమాజాన్నిఅణిచివేసే కుట్రే అంటూ ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లులో 42 సవరణలు ద్వారా ఇద్దరు అన్య మతస్థులను వక్ఫ్ బోర్డు లో స్థానం కల్పించడం తగదన్నారు. అలాగే వక్ఫ్ బోర్డులో అధికారం అంతా కలెక్టర్లకు ఇవ్వడం వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. వక్ఫ్ బోర్డు ను బలహీన పరచాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ముస్లిం సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నాడు వైయస్సార్ అండగా ఉన్నారని, నేడు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి అండగా ఉన్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఉన్న ముస్లిం మైనార్టీలు ర్యాలీలు, నిరాహార దీక్షలు చేయడం తధ్య మని హెచ్చరించారు. ఈ సమావేశంలో పరికి సాధిక్, షేక్ బాబ్జాన్, తలుపుల ఫయాజ్ తోపాటు ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టీకాలు వేసిన వైద్యాధికారిణి



తలుపుల, మేజర్ న్యూస్ : తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం క్షయ వ్యాధి యూనిట్ సూపర్వైజర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైద్యులు ఆశ్రిత సమక్షంలో టీకాలు వేయించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి ఆశ్రిత మాట్లాడుతూ ఇంజక్షన్ వేసిన ప్రాంతంలో 48 గంటల లోపు వాపు వస్తే, వారికి కూడా క్షయ వ్యాధి సోకిందని పరీక్షలతో నిర్ధారణ చేసుకొని మందులు వాడాలని సూచించారు. వాపు రానివారికి, క్షయ వ్యాధి రాకుండా వారికి ప్రివెంటివ్ మందులు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంట వర్షార్పణం



నల్లమాడ, మేజర్ న్యూస్: మండలంలోని రెడ్డి పల్లి రామాపురం వద్ద ఉన్న పోలే వెంకట శివారెడ్డి కి చెందిన మొక్కజొన్న పంట ఐదు ఎకరాలలో గురువారం కురిసిన అకాల వర్షానికి భారీ నష్టం జరిగినట్లు బాధిత రైతు వాపోయారు. దీంతో చేతికొచ్చిన పంట కళ్ళ ముందే నష్టం జరగడంతో ఏమి చేయాలో దిక్కు తెలియని స్థితిలో ఉండిపోయాడు. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. వారం రోజుల్లోపు పంట నూర్పిడి చేయాలని అనుకుంటున్న సమయంలో వరుణదేవుడు తమ పంటను కబళించాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మొక్కజొన్న పంటను పరిశీలించి రైతుకు న్యాయం చేయాలని కోరారు.

## వక్ఫ్‌సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన



మడకశిర మేజర్ న్యూస్: గురువారం కదిరి పట్టణంలో నిర్వహించిన వక్ఫ్‌సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శాంతియుత నిరసన కార్యక్రమాన్ని ముస్లిం సోదరులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి మడకశిర ముస్లిం ఐక్యవేదిక నియోజకవర్గం అధ్యక్షులు వసీం బేగ్ ఆధ్వర్యంలో నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు తరలి వెళ్లి శాంతియుత నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం ఐక్యవేదిక నియోజకవర్గం అధ్యక్షులు బేగ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం వెంటనే వక్ఫ్ సవరణ బిల్లును పునరా ఆలోచించి, బిల్లును రద్దు చేయాలని ఆయన ఆయన కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఫైక్ జెబి ఉల్లా, ముస్లిం లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన ఓడిసి విద్యార్థిని



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన శాట్ పరీక్ష లో మండల కేంద్రంలో ఉన్న శ్రీ జ్ఞాన సాయి విద్యానికేతన్‌లో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి జి.శృతి కీర్తన రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కనేకంటి కృష్ణమోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు గురువారం సదరు విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఈనెల 13న గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర జ్ఞాన మందిరం నందు జరిగే అభినందన సభలో రూ 7,000 తోషికం పాటు సర్టిఫికెట్, మెడల్ ను అందజేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే



తాడిపత్రి మేజర్ న్యూస్: పెద్దపప్పూరు మండల లోని శ్రీ అశ్వర్ధ నారాయణ స్వామి క్షేత్రంలో గురువారం జరిగిన వివాహానికి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం నవ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇసుక దిబ్బ పడి యువకుడు మృతి

### - మృతుడి బంధువులు రోడ్డుపై నిరసన



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణానికి సమీపంలో ఉన్న పెన్నా నది తీరంలో పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లి కి చెందిన హేమంత్ (26) అనే టిడిపి కార్యకర్త ప్రమాదవశాత్తు ఇసుక దిబ్బ పడి యువకుడు మృతి చెందాడు .వెంటనే పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహానికి హిందూపురం ప్రభుత్వా ఆసుపత్రికి తరలించారు. మృతదేహానికి హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేయడంలో ఆలస్యం చేస్తున్నారంటూ బంధువులు,టిడిపి కార్యకర్తలు మృతుని స్నేహితులు ఆస్పత్రి ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు.వెంటనే హిందూపురం వన్ టౌన్ పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లతో మాట్లాడి పోస్టుమార్టం పూర్తి చేసి మృతదేహాన్ని బంధువులకు అందజేశారు.

## రెండో రోజు ఆర్టీసీ ఉద్యోగుల నిరసన



కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఆర్థికపరమైన అంశం కానప్పటికి ఉద్యోగ భద్రత సర్క్యులర్ ను కొనసాగింపు పైన యజమాన్యం తాత్సరము చేస్తూ ఉద్యోగాలు చేస్తున్న చిన్నచిన్న తప్పులకు పెద్ద,పెద్ద శిక్ష వేస్తుందని, వెంటనే ఉద్యోగ భద్రత సర్క్యులర్ ను అమలు చేయించాలని గురువారం రెండో రోజు కదిరి డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు, ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అజీజ్, శ్రీనివాసులు, చలపతి, నరసిం హులు, రవి నాయక్, ఆంజనేయులు, అంజినప్ప, చంద్రరేఖ, మహిళ ఉద్యోగులు రాజేశ్వరీ, లక్ష్మీ నారాయణమ్మ, అనితమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో శాంతి సంఘం సమావేశం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు శాంతి సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, తహసిల్దార్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూగూరు ఆంజనేయస్వామి దేవాలయం నందు జరగబోవు శ్రీరామ నవమి పండుగకు శ్రీరాముని కళ్యాణోత్సవం, లంకాదహనం ఇతర కార్యక్రమాలు ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుగుటకు అన్ని శాఖల వారు బాధ్యతాయుతంగా ఉండాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## దివ్య జ్ఞాపకార్థం నిరుపేదలకు బట్టలు పంపిణీ



పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలం కి చెందిన పరిగి వేణు గోపాలరావు మండల పరిధిలోని మూడు అంగన్వాడీ సెంటర్లలో ఉన్న పిల్లలకు ఎక్కడి నుంచో వలస వచ్చిన పది కుటుంబాలకు దాదాపుగా 200 మందికి బట్టలు పంపిణీ చేశారు అదేవిధంగా అన్నదానం చేశారు . పది సంవత్సరాల నుంచి దివ్య జ్ఞాపకార్థం దివ్య చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది దివ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహాయం అందుకున్న ప్రజలు పరిగి వేణుగోపాల్ రావు కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో శివ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్కపై తమ్ముడు హత్యాయత్నం



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలం లోని కురుమాల గ్రామంలో నివాసముంటున్న లక్ష్మీదేవి (వృద్ధురాలు) కుటుంబ సభ్యుల మధ్య ఉన్న పాతకక్షలు మనసులో పెట్టుకొని తన సొంత తమ్ముడైన రామచంద్ర తన తోటి బంధువులైన శ్రీనివాసులు, మురళి ,అనిల్ ల ప్రోద్బలంతో తప్పతాగి సొంత అక్క పైనే కత్తితో దాడి చేసి గొంతు పైన, తొడలు, కాళ్లపైన కోశాడు. ఈ సంఘటనపై నల్లమాడ పోలీస్ స్టేషన్ లో రామచంద్ర, కుటుంబ సభ్యులు నలుగురి పై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గాయపడిన లక్ష్మీ దేవిని మెరుగైన చికిత్స కోసం పోలీసులు 108 వాహనంలో కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సిఐ నరేందర్ రెడ్డి గ్రామానికి చేరుకొని విచారణ నిర్వహించారు. హత్యాయత్నం కు గురైన లక్ష్మీదేవి వాంగ్మూలాన్ని నమోదు చేయడం జరిగింది.

## 5న ఉచిత కంటి వైద్య శిబిరం

హిందూపురం మేజర్ న్యూస్:- రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు రెడ్డి, శ్రీనివాసులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని బాలాజీ థియేటర్ రోడ్డులో ఉన్న రోటరీ క్లబ్ హాలులో ఉదయం 9:00 నుండి ఒంటిగంట వరకు ఈ వైద్య శిబిరం జరుగుతుందన్నారు. పరీక్షలు అనంతరం అవసరమైన బాధితులకు కడప పుష్పగిరి కంటి ఆసుపత్రి లో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కంటి జబ్బులతో బాధపడుతున్న బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## హరీష్ పాఠశాలలో ఛత్రపతి శివాజీకి ఘన నివాళి



కదిరి రూరల్, మేజర్ న్యూస్: కదిరి రూరల్ మండలం లోని ఎరుకల వాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎ.ఎస్. కిరణ్ చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరతమాత వీర పుత్రుడు, మరాఠ సామ్రాజ్య యోధుడు ఛత్రపతి శివాజీ 1630 ఫిబ్రవరి 19న జన్మించి, 1680 ఏప్రిల్ 3న తుది శ్వాస విడిచారన్నారు. ఆయన 390కి పైగా యుద్ధాలు చేసి ఏ ఒక్క యుద్ధంలోనూ ఓటమి ఎరుగని మహా వీరుడు ఛత్రపతి శివాజీ అన్నారు. మొగల్ సామ్రాజ్యాన్ని కూలగొట్టి సనాతన ధర్మాన్ని కాపాడి భరతమాత ముద్దు బిడ్డగా శివాజీ అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారన్నారు. అనంతరం విద్యార్థుల తో సమావేశం ఏర్పాటు చేసి ఆయన జీవిత చరిత్ర గురించి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష్య, ముస్కాన్, కాయకల్ప లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలి

## – జిల్లాలోని వైద్య అధికారులు, సిబ్బందికి క్వాలిటీ శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలి – కలెక్టర్ వినోద్ కుమార్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : లక్ష్య, ముస్కాన్, కయకల్ప లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని,జిల్లాలోని వైద్య అధికారులు, సిబ్బంది అందరికీ క్వాలిటీ శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. గురువారం స్థానిక అనంతపురం డీ యం అండ్ హెచ్ ఓ కార్యాలయంలోని డి ఎం అండ్ హెచ్ ఓ ఛాంబర్ నందు డిఎంహెచ్ఓ , డిసిహెచ్ఎస్, జి జి హెచ్ అడ్మినిస్ట్రేటర్, ఈఈ ఏపీఎంఎస్ఐడిసి, ఏడి డ్రగ్, జిల్లా నాణ్యత బృందం,ఆన్‌లైన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏరియా హాస్పిటల్స్ మెడికల్ సూపరింటెండెంట్‌లు , సిహెచ్సీ లు , పీహెచ్సీల మెడికల్ ఆఫీసర్లు తో జిల్లా నాణ్యత హామీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భారతదేశంలోని ఆరోగ్య వ్యవస్థలలో నాణ్యతను నిర్ధారించడం కోసం నేషనల్ క్వాలిటీ ఇన్సూరెన్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, జాతీయ ఆరోగ్య మిషన్ యొక్క ఉద్దేశం అందరికీ అందుబాటులో సరసమైన మరియు నాణ్యత మైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడమే లక్ష్యంగా నేషనల్ క్వాలిటీ అస్సూరెన్స్ ప్రోగ్రాంను ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. ఎన్ క్యూ ఏ పి నందు కాయకల్ప, లక్ష్య, స్వచ్ఛ స్వస్త్ సర్వత్ర, మేరా హాస్పిటల్ ఆరోగ్య వ్యవస్థల్లో నాణ్యత ను నిర్ధారించడం, ఆరోగ్య వ్యవస్థల అంతట బెంచ్ మార్కులను రూపొందించడానికి ఉపయోగపడే సూచనలు అందిస్తుందని తెలిపారు.జిల్లాస్థాయి



క్వాలిటీ అస్సూరెన్స్ కమిటీ మీటింగ్ ప్రతి మూడు నెలలకు ఒకసారి మొదటి గురువారం నిర్వహించాలని అన్నారు. ఎన్ హెచ్ ఎం హెచ్ఆర్ ఖాళీల జాబితా జనరల్ సెక్షన్ ఖాళీల జాబితా నివేదికలు తయారు చేయాలని, అలాగే మెడికల్ సూపరింటెండెంట్లు మెడికల్ ఆఫీసర్లకు ఎన్ క్యూ ఏ ఎస్ ఓరియంటేషన్ ప్రోగ్రాం నందు వచ్చే శుక్రవారం ం అనంత అభ్యాస్‌లో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జి జి హెచ్ అనంతపురం నందు లక్ష్య ముస్కాన్ సర్టిఫికెట్ల ను పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని ఈ సర్టిఫికెట్లు సాధించేందుకు దరఖాస్తు చేసుకోవాలని అడ్మినిస్ట్రేటివ్ అధికారికి ఆదేశించారు. 2025 -26 ఆర్థిక సంవత్సరానికి మొదటి త్రైమాసికం లో లక్ష్యాలను సాధించే విధంగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఆసుపత్రుల పరికరాలు,సౌకర్యాల వారీగా హెచ్‌డిఎస్ ఫండ్ వినియోగం జరిగే విధంగా చూడాలని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్‌స్ట్రుమెంట్స్ ఎక్విప్‌మెంట్స్, అన్ని హాస్పిటల్స్ కోసం ఎన్ క్యూ ఏ ఎస్ అనాలిసిస్ చేయాలన్నారు. నాణ్యమైన ధృవీకరణ పత్రాలు పొందడానికి అనంతరం ఐఎస్ఓ గుర్తింపు పొందిన డి ఎం హెచ్ ఓ కార్యాలయానికి ఐ ఎస్ ఓ 9001:2015 సర్టిఫికేట్ గుర్తింపు లభించడంతో గ్లోబల్ మేనేజ్మెంట్ సర్టిఫికేషన్ సర్వీసెస్ సంస్థకు అందించిన సర్టిఫికెట్ ను డి ఎం అండ్ హెచ్ ఓ ఈ బి దేవి కి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ ఈ బి దేవి, డి సి హెచ్ ఎస్ పాల్ రవికుమార్, జి జి హెచ్ ఎస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మల్లికార్జున్, ఏపీ ఎస్ఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, జిల్లా నాణ్యత బృందం అధికారులు స్టీఫెన్, శైలజ, మెడికల్ అధికారులు, తదితరసిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి..

## – జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్



పుట్టపర్తి. మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూసేకరణకు సంబంధించి అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఎన్హెచ్ 342 , ఎన్హెచ్ 716 జి ,జాతీయ రహదారులు, వివిధ భూ సేకరణకు సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ కేటాయింపు ప్రతిపాదనలపై వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నియమ నిబంధనల మేరకు నివేదికలను సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు మరియు తహసీల్దార్లు కలెక్టర్ కార్యాలయనికి అందజేయాలని ఆదేశించారు. ప్యాకేజీ 2 క్రింద పెదబల్లి, కప్పలబండ భూసేకరణకు సంబంధించి అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని, ఎలాంటి పెండింగ్ లేకుండా సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఉన్నచో భారత జాతీయ రహదారుల అథారిటీ వారు సంబంధిత తహసీల్దార్ లతో మరియు రెవెన్యూ డివిజన్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కదిరి బైపాస్ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కూటగుళ్ల ఆర్ఓ బి,716- జిబి గోరంట్ల- కొత్తపల్లి, గోరంట్ల- హిందూపురం ప్యాకేజీ నెంబర్ 42 పనులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ఎ పిడి అశోక్ కుమార్, కే మల్లికార్జునరావు, నాగరాజు, సుజాత, గిడ్డయ్య, చిలమత్తూరు డిటి, జగన్నాథ, ఓ డి సి, బుక్కపట్నం, కదిరి ఎమ్మార్వోలు తదితరులు పాల్గొన్నారు.

# కర్నాటక మద్యం పట్టివేత..



హిందూపురం మేజర్ న్యూస్:- అనంతపురం డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య ఆదేశాల మేరకు ప్రోహిబిషన్ ,ఎక్సైజ్ హిందూపురం స్టేషన్ పరిధిలో తూమకుంటకు వెళ్ళు దారిలో సూగూరు గేటు నందు గురువారం ఉదయం రాబడిన సమాచారం మేరకు స్థానిక పట్టణం అంబేద్కర్ నగర్ కు చెందిన చిన్నబాబు కుమారుడు ప్రసాద్ వర్మ అను వ్యక్తి ఒక బజాజ్ ద్విచక్ర వాహనం మీద సుమారు 288 హయవార్డ్స్ విస్కీ కర్ణాటక రాష్ట్ర మద్యం (30 లీటర్లు) రవాణా చేయుచుండగా పోలీసులు అరెస్ట్ చేసినట్లు సీఐ లక్ష్మి దుర్గయ్య పేర్కొన్నారు. నిందితున్ని రిమాండ్ కు పంపారు. ఈ కార్యక్రమంలో సీఐ సునంద, ఎస్ఐలు, సత్యనారాయణ, పృథ్వి, ఫరూక్, నరసింహ, వెంకటేష్, అంజి, శివ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి : ఎంపీడీవో

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలంలోని వివిధ గ్రామపంచాయతీలో ఈనెల మూడు నుంచి 11 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దివాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 3, 4, 5 తేదీలలో ఏ నారాయణపురం సచివాలయం 1, 2,4 , రాజీవ్ కాలనీ 1 , 8వ తేదీన ఏ. నారాయణపురం సచివాలయం 3, 5, రాచానుపల్లి, రాజీవ్ కాలనీ -2 గ్రామపంచాయతీలలో, 9వ తేదీన ఏ నారాయణపురం 3, 5, రాచానుపల్లి, రాజీవ్ కాలనీ-2 గ్రామ పంచాయతీలలో, 10న ఏ. నారాయణపురం 3, 5, రాచానుపల్లి, రాజీవ్ కాలనీ -2 , 11న ఏ నారాయణపురం- 1,2,4, రాజీవ్ కాలనీ -1 లలో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ ఆధార్ క్యాంపులను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కొంకరి కమలమ్మ




తాడిపత్రి మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ డైరెక్టర్ గాతాడిపత్రికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకురాలు కొంకరి కమలమ్మ అమరావతిలోని తాడేపల్లిలో ఆంధ్రప్రదేశ్ మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ కార్యాలయంలో గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కొంకరి కమలమ్మ మాట్లాడుతూ మాలలు ఆర్థిక, సంక్షేమ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కారులో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తగా, నాయకురాలుగా తాను చేసిన కష్టాన్ని గుర్తించి డైరెక్టర్ హెూదాలో అవకాశం కల్పించిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. తనకు మాల కార్పొరేషన్ డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు రావడానికి సహకరించిన మున్సిపల్ చైర్మన్ జెసి. ప్రభాకర్ రెడ్డికి ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు అని, జెసి కుటుంబీకులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు.కష్టపడిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీలో ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి




# గవర్నర్ అబ్దుల్ నజీర్‌ని కలిసిన ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు

## – జేఎన్టీయూ ఏ 14వ స్నాతకోత్సవానికి రావాలని ఆహ్వానం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ యస్. అబ్దుల్ నజీర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. జేఎన్టీయూఏ యూనివర్శిటి ఉపకులపతి గా నియమించినందుకు రాష్ట్ర గవర్నర్ .జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ కి పుష్ప గుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జేఎన్టీయూఏ లో జరిగే 14 వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానించారు. ఇందులో భాగంగా రాష్ట్ర గవర్నర్ యూనివర్శిటి డెవలప్ మెంట్ కార్యకలాపాల గురించి చర్చించి, యూనివర్శిటిని గ్రీన్ యూనివర్శిటి గా తీర్చిదిద్దాలని, పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలు తీసుకొని యూనివర్శిటి మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. రాష్ట్ర గవర్నర్ యూనివర్శిటి లో ఇంటర్నల్ రెవెన్యూ జనరేషన్ గురించి అడుగుతూ యూనివర్శిటి సంబంధించిన అధ్యాపకులు నియామకాల గురించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి చేపట్టిన సంస్కరణలను గమనించి ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావుని అభినందించారు.

# పంచాయతీ కార్యదర్శులపై పనుల భారం




గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న పంచాయతీ కార్యదర్శి, యాప్‌లో సర్వే వివరాలను నమోదు చేస్తున్న ఉద్యోగిని

- నాడు పంచాయతీ ఉద్యోగులు.. నేడు సర్వేల ఉద్యోగులు
- కార్యదర్శులపై 39 రకాల పనుల భారం.. నలిగిపోతున్న ఉద్యోగులు
- సర్వేలతో సతమతం..ఐదు గ్రేడ్లతో అనర్థం...
అటకెక్కిన జీవో నెంబర్ 2
- 20 ఏళ్లు పని చేసిన పదోన్నతులు లేక పదవీ విరమణ
- పని భారం తగ్గించాలని ఉద్యోగుల గగ్గోలు

**శ్రీ సత్య సాయి బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రభుత్వాలు మారినా కూడా గ్రామ స్థాయిలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శుల పనిభారం మాత్రం సడలింపులు లేకపోవడం పని ఒత్తిడి మరింత గా ఉండడంతో పంచాయతీ కార్యదర్శులు నలిగిపోతున్నారు. ఎక్కువయ్యాయి. ఈ ఒత్తిళ్ల కారణంగా పంచాయతీ కార్య దర్శులు అనారోగ్యం పాలు కావడం, సకాలంలో పనులు పూర్తికాక మనోవేదన గురై ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు కోసం నెలకొంటున్నాయి. ప్రస్తుతం గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శులు కాస్త.. సర్వేల ఉద్యోగులుగా మారి పోయారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం సచివాలయం లోనే ఉంటూ 200 లకు పైగా సేవలు అందించిన దాఖలాలు ఉన్నాయి. ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో కార్యదర్శులు సర్వేలకే పరిమితమయ్యారు. నిత్యం ఇంటింటికి వెళ్లి ఏదో ఒక సర్వే చేయాల్సి వస్తోందని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు పని భారం తో పాటు మరోవైపు సర్వేల భారం ఎక్కువైందని ఉన్నతాధికారులతో మొర పెట్టుకున్న ఫలితం మాత్రం శూన్యం గానే ఉంటుందని కార్యదర్శుల ఆవేదన. రాష్ట్ర స్థాయి సర్వేలు కాబట్టి ఇంటింటికి వెళ్లి సర్వేలు చేయాల్సిందేనని ఉన్నత స్థాయి అధికారులు ఆదేశించడం.. ఆపై చేతులు దులిపేసు కుంటున్నారని, పని భారం అంతా తమపైనే పడిందని కార్యదర్శులు గగ్గోలు పెడుతున్నారు. సర్వేలు 30 నుంచి 80 ఇల్లు రోజు చేయాల్సి వస్తోందని వాపోతు న్నారు. మరోవైపు రోజువారి విధులు, గ్రీవెన్స్, ఉన్నతాధి కారుల జూమ్ మీటింగ్, టెలి కాన్ఫ రెన్స్.. ఇలా అనేక రకాల విధులలో తీరిక లేకుండా ప్రతిరోజు పంచాయతీ కార్య దర్శులు నిత్య కృత్యంగా వీలు చేయడం పరిపాటగా మారింది. కొందరు సమావేశాలకు వెళ్లిన సమయంలో పంచాయతీ కార్య దర్శులపై ఉన్నతాధి కారులకు ఫిర్యాదులు చేస్తూ తమను పట్టించుకోలేదని ప్రజలు కూడా తమపైనే నిందలు వేస్తున్నారని వారి ఆవేదనగా ఉంది. తాము నిత్యం విధుల్లో ఉన్నా కూడా పనులు, సర్వేల పేరిట అలసత్వం ప్రదర్శిస్తున్నారని అని తమకు ఉన్నతాధికారులు షోకాస్ నోటీసులు కూడా జారీ చేస్తున్నారని పంచాయతీ కార్యదర్శులు మొరపెట్టు కుంటున్న సంఘట నలు ఉన్నాయి. ఈ సర్వేల పేరిట తన ప్రాణాలు పోతున్నాయని.. విధుల భారం నుంచి తగ్గించం డి ఉన్నతాధికారులకు విన్నవించిన ప్రయోజనం లేదని.. కనీసం సెలవు రోజుల్లో సైతం సేదతీరే అవకాశం లేకుండా ఈ యాప్ల సర్వే ద్వారా చిత్రవుతున్నామని వాపోతున్న విధానం కొనసాగుతోంది. గ్రామ పంచాయతీకి సంబంధించిన ఇంటి కొళాయి పన్నులు వసూలు, గ్రామసభలు గ్రామ పంచాయతీ సమావేశాలు పారిశుద్ధ్యం, మంచినీటి పథకాల ద్వారా తాగునీటి సరఫరా, మోటార్ల మరమ్మతు, జనన, మరణ, వివాహ ధ్రువీకరణ పత్రాల పనుల్లో తల మొన కలై ఉన్నారు. వీటికి అదనంగా సర్వేల యాప్ పని భారం మరింత ఎక్కువైందని ఉద్యోగులు తెలిపారు. కాగా శ్రీ సత్య సాయి జిల్లాలోని అడిషనల్ గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్ 5 కార్యదర్శులుగా గత సంవత్సరం అక్టోబర్ మాసంలో బదిలీ కావడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 62 మంది పంచాయతీ కార్యదర్శులకు 8 నెలలు గడుస్తున్నా నేటికీ వారికి వేతనా లు అందడం లేదు. ఓవైపు సర్వేలు.. మరోవైపు పని భారం.. ఇంకోవైపు వేతనం రాకపోవడం తో పంచాయతీ కార్యదర్శుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి.

**20 ఏళ్లు పనిచేసిన పదోన్నతులు నిల్**

ఏ ప్రభుత్వ శాఖలో లేని విధంగా పంచాయతీ శాఖలో ఐదు గ్రేడ్లు ఉన్నా యని, మిగతా ప్రభు త్వ శాఖల్లో ఉద్యో గులు కేవలం గ్రేడ్లు ఉన్నాయి. అందువల్ల అయిదారు సంవత్సరాల లోనే పదోన్నతులు లభిస్తున్నాయని.. పంచాయతీ కార్యదర్శులు 20 ఏళ్లు పనిచేసిన పదోన్నతులు లేక పదవీ విరమణ చేయాల్సి వస్తుందని కార్యదర్శులు వాపోతున్నారు. పంచాయతీ శాఖను సైతం రెండు గ్రేడ్లుగా చేయాలని రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం అసోసియేషన్ ప్రెసిడెంట్ రామ్మోహన్ డిమాండ్ చేశారు.

**అటకెక్కిన జీవో నెంబర్ :2**

గతంలో జీవో నెంబర్:2 మేరకు సచివాలయం అధిపతిగా ఉండే పంచాయతీ కార్యదర్శులను తప్పించి వీఆర్వోలకు పట్టం కట్టారు. తమ జీతభత్యాలు తామే పొందే విధంగా పంచాయతీ కార్యదర్శులను సెల్ఫ్ డి డి వో లుగా ప్రకటించడం జరిగింది. నాటి రాజకీయ పరిస్థితులు కారణంగా ఆ జీవో అటకెక్కింది. ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శులు సచివాలయానికి డిడి వోలుగా వ్యవహరిస్తు న్నారు. విపరీతమైన సర్వేల భారం కారణంగా సర్వేలు పూర్తికాక పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఒత్తిడికి గురవుతు న్నారు.

**39 యాప్ల సర్వే**

ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శి పని భారంతో పాటు.. మిస్సింగ్ సిటిజన్ సర్వే, మిస్సింగ్ ఎంప్లాయిస్ సర్వే, వర్క్ ఫ్రం హోం సర్వే, హౌస్ హోల్డర్ జియో టాకింగ్, పి-4 సర్వే, డెత్ వెరిఫికేషన్, సర్వే లెదర్ ఆర్డినెన్స్ సర్వే, 0-6 సంవత్సరాల పిల్లల మిస్సింగ్ ఆధార్ సర్వే, నాన్ ఏపీ రెసిడెన్సి సర్వే, విలేజ్ ప్రొఫైల్ సర్వే, ఇంటి పన్నుల వసూళ్లు, లైసెన్సుల వసూలు, వేలం పాటలు ,పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ నుండి సంపద కేంద్రాల నిర్వహణ, వర్మీ కంపోస్ట్ తయారీ , స్వర్ణ పంచాయతీ చలానా ఎంట్రీ, క్లోరినేషన్, వాటర్ ట్యాంకుల క్లీనింగ్, గ్రామపంచాయతీ తాగునీటి సమస్యలపై ప్రత్యేక నిర్వహణ, రికార్డుల నిర్వహణ, జనరల్ అడ్మినిస్ట్రేటివ్ ఇలా అనేక కార్యక్ర మాలను నిర్వహిం చడం.. తమపై మరింత పని భారం పెరిగిందని, ఈ పని భారం కారణంగా కొందరు ఉద్యోగులు ఒత్తిడి కి గురై ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఉన్నాయని ఆయన వాపోయారు.

**తీవ్ర పనిభారం..**

**రాష్ట్ర గ్రామ పంచాయతీల కార్యదర్శుల సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ రామ్మోహన్**



ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శులపై తీవ్ర పనిభారం, ఒత్తిడి జరిగింది. దీంతో సకాలంలో సర్వేల పూర్తి కాలేదని.. ఉన్నతాధికారుల నుండి వర్తిల్లు తాళలేక పంచాయతీ కార్యదర్శులు అనారోగ్యం పాడిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. తమపై పని భారం తగ్గించాలని ఉన్నతాధికారులకు చెప్పుకోలేని వైనం కొనసాగుతోంది. దీనితో నలిగిపోతు న్నారు. అన్ని పనులకు పంచాయతీ కార్యదర్శులు ఆధారం అంటూ తమపై తీవ్ర భారం మోపారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ మనసు మార్చుకొని తమ పని భారం తగ్గిస్తారని ఎదురు చూస్తున్నాం.

**ఇంటింటికి వెళ్లి సర్వేలు.. రాష్ట్ర కార్యదర్శుల సంఘం పబ్లిసిటీ కార్యదర్శి ఓం ప్రకాష్**



ప్రభుత్వం ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులు గా మాపై సర్వేలు భారం అధికమైంది. ప్రతిరోజు ఏదో ఒక సర్వే పేరిట ఇంటింటికి వెళ్లాల్సి వస్తోంది. కొన్ని సర్వేలకు ప్రజలు నుంచి ఓటీపీలు నమోదు చేయాల్సి ఉంది. ఓటిపి అడిగితే కొందరు ఇష్టపడడం లేదు. ఓటీపి నెంబర్ చెబితేనే ఆ సర్వే సక్సెస్ అవుతుంది. లేనిపక్షంలో రిజెక్ట్ కావడం వల్ల ఉన్నతాధికారుల నుండి తమకు షో కాజ్ నోటీసులు వస్తున్నాయి. ఈ సర్వేలు కారణంగా తీవ్ర అవస్థలు పడుతున్నాం. మా బాధలు పట్టించుకునే వారే కరువయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం కార్యదర్శుల పని భారం తగ్గించాలి.

రెండవరోజు కొనసాగిన

## ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల నిరసన



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగులు రెండవరోజు గురువారం ఎర్రబ్యాడ్జీల తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీ పీటీడీ (ఏపీఎస్ ఆర్టీసీ) నేషనల్ మజ్దూర్ యూనియన్ డిపో కార్యదర్శి హెచ్.టీ. స్వామి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ సహాయ కార్యదర్శి సిద్దేశ్వర, దామోదర్, డిపో అధ్యక్షులు జిలాన్, గ్యారేజీ కార్యదర్శి సతీష్ కుమార్, చాదు పీరా, ఈ. నాగరాజు, యోగేంద్ర కుమార్, ప్రకాష్, షేక్షావలి, మస్తాన్, నఫీస్, అనిల్, విజయ్ కుమార్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్సీపి నేత జన్మదిన వేడుకలు

**మడకశిర, మేజర్ న్యూస్ :**



వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం పట్టణం లోని ఆయన స్వగృహం లో అభిమానులు ఘనంగా నిర్వహిం చారు. తొలుతగా ఆయనకు అభిమానులు శాలువా కప్పి పూల మాలలు వేసి సన్మానించారు. అనంతరం వైఎస్ఆర్సిపి నియో జకవర్గ సమన్వయకర్త ఈ రలక్కప్ప ఆధ్వర్యంలో అభిమా నులు కేక్ కట్ చేసి అక్కడికి వచ్చిన వారికి పంచుతూ అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయనకు అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలు పుతూ, ఆయనపై తమకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప, మండలపల్లె సర్పంచు అశ్వత్థప్పై బి హళ్లి గ్రామపంచాయతీ నాయకులు మనోహర్ రెడ్డి విశ్వనాథ్, హనుమంత గౌడ్, హనుమంతు, నరసింహమూర్తి, రాజశేఖర్, హనుమంత రాయప్ప, శ్రీరంగ రవికుమార్ జగన్నాథ రెడ్డి, హరేసముద్రం లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## తాడిమర్రిలో చలివేంద్రం ప్రారంభం



**తాడిమర్రి, మేజర్ న్యూస్** మండల కేంద్రంలో స్థానిక బస్ స్టాప్ నందు ఎంపీడీవో వెంకట రంగారావు ఆధ్వర్యంలో ఉచిత తాగునీటి కేంద్రం చలివేంద్రం గురువారం నాడు ప్రారంభించారు. తెదేపా మండల కన్వీనర్ కూచి రాము టి ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష వర్ధన్ సర్పంచి బాలమ్మ సమక్షంలో చలివేంద్రం ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ బాలమ్మ చలివేంద్రం ప్రారంభిస్తూ వచ్చిన అధికారులకు నాయకులకు తనే స్వయంగా తాగునీటి నీరు అందించారు. ఈ సందర్భంగా కుర్రీ రాము మాట్లాడుతూ ఎండ వేడిమి చాలా ఎక్కువగా ఉండడం సూర్యుని కిరణాలు భగభగ మండుతుండటంతో ప్రయాణికులు పాదాచార్యులు చాలా ఇబ్బంది పడుతున్నారని అయితే వారందరి సౌకర్యార్థం బస్టాప్ లో చలివేంద్రం ప్రారంభించామని వారి దాహార్తిని తీర్చడమే మా ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రిజ్వాన బేగం అధికారులు సంజీవరెడ్డి పకీర రెడ్డి మల్లికార్జున భాస్కర్ గౌడ్ బేల్దారి వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు



# విగ్రహాల కదలింపులో గుప్తనిధుల కుట్ర

**విగ్రహాల కింద తాళపత్ర గ్రంధాలు, నిధులు మాయం**

**చేర్మెన్ కాకమునుపే దేవుడికి శఠగోపమా?**

**భక్తుల మనోభావాలు దెబ్బతీయడం సమంజసమా?**

**చరిత్ర కలిగిన దేవదేవుడిని కదిలించే హక్కు ఎవరిచ్చారు?**

**ఆచార, సాంప్రదాయాలు పాటించకుండా పునః ప్రతిష్ట ఎలా చేస్తారు?**

**దుర్గంకే తలమానికమైన ప్రసన్న వేంకటరమణస్వామి చరిత్ర చెరిపేస్తారా?**

**విగ్రహాల కదలిక, పునఃప్రతిష్టపై సీసీ పుటేజీ విడుదల చేయాలి**

**దేవాదాయ శాఖను డిమాండ్ చేసిన బీఎస్పీ చిందనూరు నాగరాజు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ప్రాచీన దేవాలయాల్లో పట్టణంలోని కోటలో వెలిసిన శ్రీ ప్రసన్న వేంకటరమణ స్వామి దేవాలయం అత్యంత చారిత్రాత్మకమైనది. ఇలాంటి ఆలయంలో భూదేవి, శ్రీదేవి సమేతుడైన వేంకటేశ్వర స్వామి విగ్రహాలను గత 15 రోజుల క్రితం గుట్టురట్టుగా పెకిలించడం పై వేంకటేశ్వ స్వామి భక్తులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పూజలు చేసేటప్పుడు విగ్రహాలు కదులుతున్నాయనే నెపంతో ఎవరికి ఇష్టం వచ్చిన రీతిలో వారు వ్యవహరించవచ్చా? విగ్రహాలు కదులుతున్నాయంటే దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో పాటు ముఖ్యంగా ఆరాధ్యదైవంగా కొలిచే భక్తులు, పురప్రముఖుల అభిప్రాయాలు తీసుకుని అందరి సమక్షంలో మరమ్మత్తులు చేయాల్సి ఉంటుంది. తద్విరుద్ధంగా వాస్తు శాస్త్రానుగుణంగా కొలువు దీర్చిన దేవుళ్ల విగ్రహాలను గుట్టు చప్పుడు కాకుండా కదిలించడం, తిరిగి ఎవరికీ తెలియకుండా పునః ప్రతిష్టించడం వెనుక ఉన్న మర్మం ఏమిటనేది భక్తుల మదిలో తొలుస్తున్న ప్రశ్న. ఆలయకమిటీ చైర్మెన్ కాకుండానే భగవంతుడి మీద ఎంతో భక్తి, విశ్వాసం కలిగిన భక్తుల మనోభావాలు దెబ్బతీయాలని ఆ వ్యక్తి కంకణం కట్టుకున్నాడా? లేదా ఆ దేవుడికే శఠగోపం పెట్టాలనుకున్నాడా? అని రాయదుర్గం పట్టణంలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఆలయానికి హృదయంలాంటి గర్భగుడిలోని మూలవిరాట్ విగ్రహాలను కదిలించడమంటే ఆషామాషీ కాదు. ఆ దేవుళ్ల విగ్రహాలను పునః ప్రతిష్ఠించడానికి ఎంతో నిష్టగా ఎన్నో పూజలు, యాగాలు, హెూమాలు చేయాలని ఆగమ శాస్త్రాలు గోచరిస్తున్నాయి. అయితే ఆగమ శాస్త్రాలు, సాంప్రదాయ ధర్మాలకు తిలోదకాలు ఇచ్చి అధికారమనే అహంతో దేవదేవుడి విగ్రహాలను కదిలించడంలో గుప్త నిధుల కుట్ర దాగుందని పట్టణంలోని ప్రతి హిందువు భావిస్తున్నాడు. ఈ తంతు జరిగి 15 రోజులు కావస్తున్నా బయటకు పొక్కకుండా రహస్యం పాటించడంలో ఏ మతలబు ఉందో ఆ దేవదేవుడికే ఎరుక.



### ఇది ఆలయ అద్భుతమైన చరిత్ర:

ఈ ఆలయాన్ని 16వ శతాబ్దంలో కంచి కోదండరామాచార్యులు నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. ఈ చారిత్రాత్మక ఆలయంలో వెలిసిన స్వామివారు రాయదుర్గం పట్టణ ప్రజల ఆరాధ్యదైవంగా వెలుగొందుతూ, అశేషభక్తుల చేత విశేషంగా నిత్యపూజలందుకుంటూ పట్టణానికే తలమానికంగా పేరుగాంచింది. ప్రసన్న నామధేయం వెనుక ఒక చరిత్ర వుంది. పూర్వం అరణ్యంగా వున్న ఈ ప్రాంతంలో వెంకటపతినాయుడు అనే రాజు తన సైన్యంతో పాటు వేటనిమిత్తం విచ్చేసి, గుడారం వేసుకున్నాడట. వేట బడలికతో ఆదమరచి నిద్రపోతున్న రాజును ఎవరో వీపుమీదతట్టి లేపి, ఈ ప్రదేశంలో శ్రీ లక్ష్మీపద్మావతి వేంకటేశ్వరుడి విగ్రహం ఉంది అని



చెప్పారట. ఉషోదయానంతరం ఈ విషయాన్ని తన సైన్యానికి రాజు తెలిపాడు. మరుసటి రోజు విగ్రహాలు ఎక్కడున్నాయో తెలపాలని రాజు ప్రార్థిస్తూ నిద్రించగా, నీవున్న గుడారం కిందనే మేమున్నాం. మమ్మల్ని ఇచ్చటనే ప్రతిష్టించమని స్వామివారు కలలో చెప్పారట. మరుసటి రోజు ఉషోదయ వేళ రాజు అవిగ్రహాలను వెలికి తీయించి ఓ శుభముహూర్తాన ప్రతిష్టించి, ఆలయాన్ని నిర్మించినట్లు తెలుస్తోంది. ఒకసారి దత్తమండలాల కలెక్టర్ థామస్ మన్రో ఈ ఆలయాన్ని సందర్శించారు. అప్పుడు గాలిగోపురం వద్ద గల ధ్వజస్థంభం వద్ద 8 సంవత్సరాల బాలుడు ప్రసన్నవదనంతో ఆయనకు కనిపించి కాసేపు మాట్లాడాడట. అయితే ఆర్చకులకు ఆ బాలుడు కనిపించలేదట. ఆలయంలోకి వెళ్లిన అర్చకులకు స్వామి వారు కనిపించక పోయేసరికి ఆశ్చర్యం చెంది. బయటకు వచ్చి కలెక్టర్ కు విషయం చెప్పారు. అప్పటికే బాలుడు మాయమయ్యాడు.అర్చకులతో కలిసి థామస్ మన్రో ఆలయంలోకి వెళ్లి చూడగా యధావిధిగా స్వామి వారి విగ్రహాలు వున్నాయట. అప్పుడు థామస్ మన్రో తన అదృష్టానికి పొంగిపోయి, ప్రసన్న వదనంతో స్వామి వారు దర్శనం ఇవ్వడంతో ఆలయానికి ప్రసన్న వేంకటరమణ స్వామి ఆలయం గా నామకరణం చేశారు. అప్పటి నుండి ఈ ఆలయం రాయదుర్గం పట్టణానికి తలమానికంగా పరిఢవిల్లుతోంది.

### విగ్రహాల పెకలింపు, పునః ప్రతిష్టపై సీసీ పుటేజీలు బహిర్గతం చేయాలి:

**చిందనూరు నాగరాజు, రాయలసీమ రీజనల్ కో ఆర్డినేటర్, బహుజన సమాజ్ పార్టీ**



పురప్రముఖులు, హిందూ సమాజ సేవకులు. భక్తులు, దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల అభిప్రాయాల మేరకు, అందరి పర్యవేక్షణలో విగ్రహాల కట్టను మరమ్మత్తులు చేయాల్సి ఉంది. అయితే కనీసం దేవాదాయ శాఖ ఈఓ కూడా లేకుండా కాబోయే చేర్మెన్ ఇతర ప్రాంతాల నుండి పిలిపించిన బయటి వ్యక్తులతో విగ్రహాలను ఎలా పెకిలింప జేస్తారు? పెకలించడంతో పాటు పునః ప్రతిష్ట కూడా ఇష్టారాజ్యంగా చేయడానికి గాజుల వెంకటేశులకు అధికారం ఎవరిచ్చారు? ఆలయ కమిటీ చేర్మెన్ అంటే దేవాలయ సాంప్రదాయాలను పాటించడంతో పాటు అలయ అభివృద్ధిలో భాగం వహిస్తూ, ఇటు భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా గౌరవించేలా వ్యహరించాల్సి ఉంది. చేర్మెన్ కాక మునుపే గాజుల వెంకటేశులు దేవుడికి శఠగోపం పెట్టే కుయుక్తులకు తెరలేపడం మంచిది కాదు. ఇక చేర్మెన్ అయితే దేవుళ్ల విగ్రహాలు కూడా మాయం అవుతాయేమో? ఎంతో చారిత్రాత్మకమైన వెంకడటేశ్వర స్వామి చరిత్రను చెరపాలని చూస్తే సహించబోము. ఎలాంటి అనుమతులు లేకుండా విగ్రహాల చుట్టూ ఉన్న పాదరసం, సిమెంట్ ను పగులగొట్టి విగ్రహాలను పెకిలించే హక్కు ఎవరిచ్చారు? అధికారం ఉంటే ఏమైనా చేస్తారా? ఇప్పటికే ప్రకృతి భాధపడేలా సహజ సంపద దోచేయడంతో పాటు ప్రజలను మోసం చేస్తున్నారు. అది చాలదన్నట్టు దేవాలయాలను టార్గెట్ చేసి విగ్రహాలనే కదిలిస్తారా? రాజుల కాలంలో విగ్రహాల ప్రతిష్ట సమయంలో విగ్రహాలకు తాకేలా వజ్ర, వైడూర్యాలు, మరకత మాణిక్యాలు, బంగారం, వెండి వేసేవారని పూర్వీకులు చెప్పగా విన్నాం. మరి విగ్రహాలు పెకిలించిన సమయంలో విగ్రహాల కింద ఉన్న నిధులు ఏమయ్యాయి? తాళ పత్ర గ్రంధాలు కూడా ఉన్నట్టు సమాచారం. అవన్నీ ఎక్కడికి చేర్చారు. ఎవరెవరికి ఇచ్చారో? ఈ తతంగం వేనుక ఎవరెవరు ఉన్నారో? నిజాలు తెలియాలి. గుప్త నిధుల కోసమే తవ్వినట్టు అనుమానాలు కలుగుతున్నాయి కాబట్టి దేవాదాయ శాఖ అధికారులు విగ్రహాలు పెకిలించినప్పటి నుండి పునః ప్రతిష్ట వరకు సీసీ పుటేజీలు విడుదల చేయాలి. విగ్రహాల కింద వేసిన సజ్జ రసం అనే కెమికల్ ఎక్కడి నుండి తెచ్చారు? ఎవరి ద్వారా వేయించారో? ప్రజలకు, భక్తులకు తెలియజేయాలి. హిందువుల మనోభావాలకు సంబంధించిన ఈ ఘటనపై కూటమి ప్రభుత్వ నాయకులు ఎందుకు పెదవి విప్పడం లేదు? అధికారంలో ఉంటే మాట్లాడరా? అలాగే ప్రతిపక్ష పార్టీ నాయకులు కూడా మాట్లాడాలని డిమాండ్ చేస్తున్నాం. హిందూజాతికి కళంకం తెచ్చిన వారిపై జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ తో పాటు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి. లేకపోతే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం.

## 8వ తేదీ బూదగవిలో జిల్లా స్థాయి బండలాగుడు పోటీలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ బూదగవి అభయాంజనేయ స్వామి నూతన రథోత్సవ వేడుకల్లో భాగంగా ఏప్రిల్ 8వ తేదీ బూదగవి గ్రామంలో దేశవు ఎద్దుల జిల్లాస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహకులు తెలిపారు. గురువారం కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు జిల్లా స్థాయి బండలాగుడు పోటీల వివరాలను వెల్లడించారు. 2025 ఏప్రిల్ 8వ తేదీ మంగళవారం ఉదయం 6 గంటలకు పోటీలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాతిదూలం పొడవు 7.5 అడుగులు, వెడల్పు 15 ఇంచులు, ఎత్తు 12 ఇంచులు ఉన్నట్లు సూచించారు. ఒక్కొక్క కాడికి 6 మంది మాత్రమే ఉండాలని గుర్తు చేశారు. పందెంలో పాల్గొనే ప్రతి కాడికి నిర్దేశిత సమయం 15 నిమిషాల మాత్రమే ఉంటుందని, కొరడాలు 3 మాత్రమేనని, గొలుసు తెగిన, కాడిమాను విరిగిన అదనపు సమయం ఉండదన్నారు. తుది నిర్ణయం కమిటీ సభ్యులదేనని చెప్పారు. విజేతలకు మొదటి బహుమతి రూ.20వేలు, రెండో బహుమతి రూ.10వేలు, మూడో బహుమతి రూ.5వేలు అందించనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనేందుకు ప్రవేశ రుసుము రూ.1000లు చెల్లించాలని గుర్తు చేశారు. సంబంధిత వివరాలకు కమిటీ సభ్యులు బి గాదిలింగ 8008024685, కె అఖిల్ 8179134829, ఏ లాలూ స్వామి 9866062409, బి చక్రి 7470074712 మొబైల్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## నక్కలపల్లి గ్రామంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై కళాజాత



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో గురువారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమం పై రాజమండ్రి కళాజాత వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ నిషేధం (తగ్గించడం) ప్లాస్టిక్ వల్ల అనర్థాలు గురించి, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే కలిగే ప్రయోజనాలు గురించి, మొక్కలు పెంపకం వల్ల లాభాలు, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయటం గురించి చెత్త నుండి సంపద కేంద్రాల గురించి వీటిపైవివరంగా కార్యక్రమంలో ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఈ సంగమేశ్వర స్వామి నూతన రత నిర్మాణం కోసం 50,000/- నగదు ను అందజేసిన తులసి, సుధాకర్ దంపతులు



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు గ్రామానికి చెందిన ఈడిగ తులసి, సుధాకర్ దంపతులు శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణం కోసం 50,000రూపాయల నగదును రథ నిర్మాణ నిర్వాహకులు కరణం నాగరాజు, ప్రవీణ్ స్వామి కి అందజేశారు. ఈ సందర్భంగా విరాళం ఇచ్చిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. ఈనెల 12వ తారీకు జరిగే శ్రీ సంగమేశ్వర స్వామి రథోత్సవానికి నూతన రథాన్ని చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. స్వామి యొక్క ఆశీస్సులతో నా వంతుగా 50,000 నగదును అందజేయడం మా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నాను అని తెలిపారు. కుటుంబ సభ్యులకు ఆలయ పూజారి మహేష్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసి, తులసి, సుధాకర్ దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తులసి కుటుంబ సభ్యులతో పాటు ప్రవీణ్ స్వామి,కరణం నాగరాజు, ఈడిగ ఎర్రి స్వామి, కుమ్మరి వెంకటరాముడు, సన్నిరప్ప, బసన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎం.వంశీకృష్ణ అన్నారు.జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం పాతూరు లోని ప్రశాంతి విద్యానికేతన్ హైస్కూల్లో విద్యార్థుల అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్కూలు స్థాయి నుంచె ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని ఎప్పుడైతే మన మనసులో ప్రశ్న మొదలవుతుందో అప్పుడే మన మెదడు చాలా చురుగ్గా పనిచేస్తున్నట్టని అటువంటి వాళ్లే భవిష్యత్తులో గొప్పగా రాణించగలరని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఎక్స్ పోలో "మూఢనమ్మకాలు శాస్త్రీయ దృక్పథం"అనే అంశంపై నిర్వహించిన పోటీలలో అనంతపురంనకు రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి రావడం చాలా గర్వకారణమని జెవివి నగర గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ పి.ప్రసూన తెలియజేశారు.శాస్త్రీయ దృక్పథం కలిగిన సమాజ నిర్మాణంలో జెవివి కీలక పాత్ర పోషిస్తుందని దీనికి మంచి ఉదాహరణగా ప్రశాంతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులని అన్నారు.మంత్రాలు మహిమలు అంటూ ఏమీ ఉండవని ఉండేదంతా సైన్స్ అని కావున విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించడం అలవర్చుకోవాలని ఆమె విద్యార్థులను కోరారు. సభ అనంతరం రాష్ట్ర,జిల్లా స్థాయిలలో బహుమతి పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ మరియు పుస్తకాలను బహూకరించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో తరిమెల అమర్ నాథ్ రెడ్డి,సలీం,స్కూల్ యాజమాన్యం ఎన్.ఎం.ఇక్బాల్,షమీం జెవివి నగర నాయకులు రామిరెడ్డి, తిరుపాలు,రామకృష్ణ,ప్రసాద్ రెడ్డి, లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ముస్లిం హక్కులను కాల రాసిన చంద్రబాబును చరిత్ర క్షమించదు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :భారత రాజ్యాంగ స్ఫూర్తి కి స్పష్టంగా వ్యతిరేకిస్తున్నా వక్ఫ్ బిల్లును సమర్థించి భారత రాజ్యగం ద్వారా భరత దేశ పౌరులైన ముస్లిం సమాజానికి సంక్రమించిన హక్కులను ముఖ్యమంత్రి చంద్రబాబు కాల రాశారని, చరిత్ర ఎన్నటికీ క్షమించదని వైఎస్ఆర్సిపి గ్రీవెన్స్ సెల్ విభాగం జిల్లా అధ్యక్షులు బాకే హాబీబుల్లా గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. భారత రాజ్యగ ఆర్టికల్ 26 ప్రకారం దేశ పౌరులు వారి మత పరమైన వ్యవహారాలు నిర్వహించుకునే హక్కు ఉందన్నారు. కానీ కేంద్ర బీజేపీ ప్రభుత్వములో చేతులు కలిపిన చంద్రబాబు సెక్యూలర్ భావాలను పక్కన బెట్టి మన పవిత్ర రాజ్యాంగ సెక్యూలర్ ఆశయాలకు తూట్లు పడేలా నిర్ణయాలు తీసుకొని ముస్లిం మైనారిటీల హక్కులను కాల రాసి ముస్లింలకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు.
చంద్రబాబు గత ఎన్నికల్లో తాను అధికారంలోకి వస్తే అన్ని మతాలకు సంభందించిన అందరికి సమన్యాయం చేస్తామని, ముఖ్యంగా ముస్లింలకు అండగా ఉంటామని మాట ఇచ్చిన బాబు అధికారంలో వచ్చిన తర్వాత బీజేపీ ప్రభుత్వం తెచ్చిన ముస్లీం వ్యతిరేక వక్ఫ్ సవరణ బిల్లు ను అడ్డుకొనే బలం ఉన్నా వక్ఫ్ బిల్లును పార్లమెంటులో అడ్డుకోకుండా మాట మార్చి వక్ఫ్ బిల్లు విషయం లో భిన్నంగా నిర్ణయాలు తీసుకున్నారని విమర్శించారు. ఈ బిల్లులో రాజ్యాంగ స్ఫూర్తి కి సెక్యూలర్ భావాలకు వ్యతిరేకంగా ఎన్నో అభ్యంతకర సవరణ ఉన్నా రాజకీయ లబ్ది కోసం వాటిని ఒప్పుకొని ముస్లింలకు అన్యాయం జరిగే విధంగా బాబు నిర్ణయాలు తీసుకున్నారని విమర్శించారు.

## గెలిచి సాధించిన నాగరాజు..



తాడిమర్రి ,మేజర్ న్యూస్ : తాడిమర్రి మండలంలోని ఎం అగ్రహారం గ్రామంలో నాగరాజు అనే నిరుపేద అయిన తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడు అయిన ఇతనికి గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు వస్తున్న పింఛన్ ని కుంటి సాకులు చూపి పింఛన్ ఇవ్వకుండా నిలబెట్టడం జరిగింది. అయితే నాగరాజు తనకు జరిగిన అన్యాయంపై న్యాయం కోసం కోర్టును ఆశ్రయించారు అందులో ఆయన తనకు ఎలాంటి కారణాలు తెలుపకుండా తనకు వస్తున్న సామాజిక భద్రత పింఛను నిలిపేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఉండేవాడు అయితే గురువారం నాడు పరిటాల శ్రీరామ్ చొరవతో ఆయనకు స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు తెదేపా మండల కన్వీనర్ కూచి రాము టిఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తరఫున రూ లక్ష 78 వేల రూపాయల చెక్కును బాధిత నాగరాజుకు అందజేశారు ఈ సందర్భంగా నాగరాజు కుటుంబం హర్షం వ్యక్తం చేస్తూ ఆనందం వెలుగుచ్చారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేదల పెన్నిధి అని ఈ ప్రభుత్వం సామాన్యుల అండగా ఉంటుందని తాను కూటమి ప్రభుత్వం వల్లే నాకు వస్తు నిలిచిపోయిన సామాజిక భద్రత పింఛను కూటమి దయవల్లే తిరిగి పొందుతున్నానని సంబరం చేసుకుంటున్నట్టు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట రంగారావు పంచాయితీ కార్యదర్శి నారాయణస్వామి తెదేపా మండల నాయకులు పల్లె పకీర రెడ్డి పాపానాయుడు రవీంద్రారెడ్డి వై భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు స్థలంలో నిర్మించుకున్న ఇళ్లను తొలగించుకోండి : ఎంపీడీవో

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : పంచాయతీ రోడ్డు స్థలంలో అక్రమంగా చేపట్టిన ఇళ్ళ నిర్మాణాలను తొలగించుకోవాలని అనంతపురం ఎంపీడీవో దివాకర్ తెలియజేశారు. గురువారం ఆయన కక్కలపల్లి కాలనీ పంచాయతీలో పర్యటించి మూడవ సచివాలయం పరిధిలోని రోడ్డు స్థలంలో నిర్మాణాలు చేసుకున్న ఇళ్ల ను కక్కలపల్లి క్లస్టర్ పంచాయతీ కార్యదర్శి యు. హీదయ తుల్లా, సచివాలయ కార్యదర్శి పవన్ కుమార్ తో పరిశీలించి ఇళ్ళ యజమానులతో మాట్లాడారు. కక్కలపల్లి కాలనీ గ్రామ పంచాయితీ పరిధిలో సర్వే నెంబర్ 33/12బి రోడ్డు ను ఆక్రమించుకొని నిర్మించుకున్న ఇళ్ల పై ఉన్నతాధికారులకు ప్రజల ఫిర్యాదు చేశారని, గతము లోనే నోటీసులు జారీ చేయడం జరిగిందని, వెంటనే ఇళ్లను తొలగించుకోవాలని తెలియజేశారు. అనంతరం పంచాయతీలోని చేతిపంపులను ఎంపీడీవో పరిశీలించి, ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని, నీటి సమస్య తలెత్తకుండా పనిచేయని చేతి పంపులను మరమ్మతులు చేపట్టి వెంటనే వినియోగం లోకి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శి యూ. హిదయతూల్లా కు ఎంపీడీవో ఆదేశించారు. కాలనీలో పనిచేయని చేతిపంపులకు వెంటనే మరమ్మతులు చేపట్టి వినియోగం లోకి తీసుకొచ్చి ప్రజలు నీరు సౌకర్యం అందేలా చర్యలు తీసుకుంటానని



పంచాయతీ కార్యదర్శి యు. హీదయ తుల్లా ఎంపీడీవోకు తెలిపారు. అనంతరం కక్కలపల్లి కాలనీ పంచాయతీ మూడవ సచివాలయాన్ని, రుద్రంపేట పంచాయతీ 1 సచివాలయాన్ని ఎంపీడీవో తనిఖీ చేసి పంచాయతీ కార్యదర్శి యు. హీదయ తుల్లా తో వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలలోసర్వేలతోపాటు వివిధ పన్ను లను సకాలంలో పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి పవన్ కుమార్, రెండు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల పునర్వ్యవస్థీకరణ వెంటనే పూర్తి కావాలి

### - కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రభుత్వం 117 జీవోను ఉపసంహరించుకున్న నేపథ్యంలో పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో మండల విద్యాశాఖ అధికారులతో పాఠశాలలు పునర్వ్యవస్థీకరణ ప్రక్రియపై పూర్తిస్థాయి సమీక్షను జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పాఠశాల యాజమాన్య కమిటీల ఆమోదంతో పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎక్కడ కూడా ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఈ ప్రక్రియను పూర్తి చేయరాదని, విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తిని, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సశాస్త్రీయంగా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా పూర్తి అవగాహనతో, అప్రమత్తతతో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియ దాదాపు పూర్తయిన నేపథ్యంలో రేపటిలోగా పాఠశాలలను ఖరారు చేయాలని సూచించారు. ఇప్పటికే 93 శాతం పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ పూర్తయిందని, ఈ ప్రక్రియలో ఎంఈవోలు విద్యాశాఖ అధికారులు



చక్కగా పనిచేశారని అభినందించారు. మిగిలిన ఏడు శాతం పూర్తికాని పాఠశాలల విషయంలో స్థానిక శాసనసభ్యులతో మాట్లాడి ఎస్ఎంసి సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్తులను ఒప్పించి సామరస్యంగా ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓలు, ఎంఈఓలతో సమీక్ష నిర్వహించగా, అంగన్వాడీలలో చదువుతున్న ప్రీ ప్రైమరీ 1, ప్రీ ప్రైమరీ 2 పిల్లలు ఖచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలోనే ఒకటో తరగతిలో చేరేలాగా సమన్వయ పరచుకొని తల్లిదండ్రులను ప్రేరేపించి 100 శాతం అడ్మిషన్లు జరిగేలా చూడాలని ఆదేశించారు.
సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీదేవి, సమగ్ర శిక్ష సీఎంవో గోపాలకృష్ణ, ఎంఈఓలు పాల్గొన్నారు.

## నింకంపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో నింకంపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం ఖాద్రి పౌర్ణమి సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి ఇలవేల్పు భక్తులు ఖాద్రి పౌర్ణమి ఒక్క పొద్దులు పండగ పురస్కరించుకుని ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారు భక్తాదులకు అన్న ప్రసాద వితరణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గోవిందా గోవిందా అని నామస్మరణతో స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం



పరిగి మేజర్ న్యూస్:పరిగి మండలంలో గత 4 సంవత్సరాల ఆరు నెలలు ఏపీవో చంద్రశేఖర్ గా విధులు నిర్వహిస్తూ లేపాక్షి మండలానికి నారాయణ రెడ్డి సుధాకర్ శ్రీదేవి గంగాదేవి బదిలీ అవుతున్న కారణంగా ఎంపీడీవో శ్రీధర్ ఆధ్వర్యంలో గురువారం మండల నాయకులు కన్వీనర్ ఎస్ ఎన్ గోవింద్ రెడ్డి బాలాజీ ఏవో అశ్వతప్ప నాగరాజు ఫీల్డ్ అసిస్టెంట్లు పూలమాలలు వేసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఏపిఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలంలో ఏపీఓగా విధులు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ప్రజలు నాయకులు సహకారంతో మండలంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు.

## దాతలకు ఎస్పీ సన్మానం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్: కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద జిల్లా పోలీసుశాఖకు సుమారు రూ. కోటి విలువ చేసే డ్రోన్ కెమేరాలు, సి.సి.కేమేరాలు, సోలార్ లైట్స్, బాడీవోర్న్ కెమేరాలు, ఎల్ఈడి డిస్ప్లే మహీంద్రా బొలేరో వాహనాలను వితరణతో అందజేసిన దాతలను(సంస్థల ప్రతినిధులను) అభినందించి జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ సన్మానించారు. దాతల సంకల్పంతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని జిల్లా ఎస్పీ వెల్లడి ... స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో దాతలను సన్మానించారు. జిల్లాలో చాలా మంచి దాతృత్వమున్న దాతలు ఉన్నారని... సి ఎస్ ఆర్ కింద సుమారు కోటి రూపాయల విలువ చేసే డ్రోన్ కెమేరాలు, సి.సి.కేమేరాలు, సోలార్ లైట్స్, బాడీవోర్న్ కెమేరాలు, ఎల్ ఈ డ డిస్ప్లే మహీంద్రా బొలేరో వాహనాలు అందజేయడం ముదావహం గత ఆగస్టులో జిల్లా ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న అనతీ కాలంలోనే ఈ స్థాయిలో ప్రజా శ్రేయస్సు కోసం స్వచ్ఛంధంగా ముందుకు రావడం శుభపరిణామం ఈసందర్భంగా... ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వితరణగా దోహదపడిన ఆయా కంపెనీల సేవలు గుర్తు చేసుకుని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసిన జిల్లా ఎస్పీ



## స్మశాన వాటికలకు స్థలాలను కేటాయించండి

**- ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆరుద్ర శ్రీనివాస్**



తనకల్లు, మేజర్ న్యూస్ :మండలం లో ఎస్సీ జనాభా అధికంగా ఉందని, వారికి స్మశాన వాటికలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించాలని గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శోభా సువర్ణమ్మకు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆరుద్ర శ్రీనివాస్ గురువారం వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తనకల్లు మండలంలో ఎస్సీ కాలనీలో అధికంగా ఉండడంతో పాటు ఎస్సీ లు చెందిన వారు ప్రతి గ్రామంలోనూ ఉన్నారని, మండలంలోని అన్ని గ్రామాలలో ఎస్సీలకు స్మశాన వాటికకు అనువైనటువంటి, ప్రభుత్వ స్థలాలను కేటాయించాలన్నారు. గుట్ట ప్రాంతం కాకుండా అనువైన టువంటి గ్రామ సమీ పములలో ప్రభుత్వ భూమిని గుర్తించి వాటిని స్మశాన వాటికకు కేటాయించి అందులకు హద్దులను వేయించాలని ఉన్నతాధికారాల ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని గుర్తించడం లో క్షేత్రస్థాయి అధికారులు నిర్లక్ష్యం చేస్తు న్నారని వెంటనే స్మశాన వాటిక లకు స్థలాలను కేటాయించాలని విన్నవించారు.

## ఫ్రికాట్ 'బి' మిల్ యధావిధిగా కొనసాగించాలి

**- రాష్ట్ర లేబర్ కమిషనర్ కు వినతి పత్రం అందించిన ఏఐటీయూసీ నాయకులు**



హిందూపురం మేజర్ న్యూస్ : ఫ్రికాట్ 'బి' మిల్ యధావిదంగా కొనసాగించాలని రాష్ట్ర లేబర్ కమిషనర్ కి గురువారం ఏఐటీయూసీ నాయకులు వినతిపత్రం అందించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విజయవాడ రాష్ట్ర లేబర్ కమిషనర్ కి ఫ్రికాట్ బి మిల్లును యధా విధంగా కొనసాగించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, ఏఐటీయూసీ సత్యసాయి జిల్లా కోశాధికారి డి.బాబు మరియు మిల్లు అధ్యక్షులు గంగా ధరప్ప, ప్రధాన కార్యదర్శి మారుతి రెడ్డి కలసి లేబర్ కమిషనర్ కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు జీనోపాధిగా మారి ఉపాధి కల్పిస్తున్న పరిశ్రమను మూసివేయడం తగదని కార్మిక చట్టాలను అనుసరించి కార్మికులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉన్నదని మిల్లు పై ప్రత్యక్షంగా పరోక్షంగా 2000 మంది కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని కావున పరిశ్రమను మూసి వేయకుండా కొనసాగించాలని ఆ విధంగా లేబర్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కార్మికుల హక్కులను కాలరాస్తూ చట్టబద్ధంగా వ్యవహరించి కార్మికుల ఉపాధిని దృష్టిలో ఉంచుకొని పరిశ్రమయదా విధంగా కొనసాగాలని ఏఐటియూసి నాయకులు లేబర్ కమిషనర్ ని కోరారు.

## వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నాయకుల నిరసన

**- తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేత**

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : భారత పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ చట్టం కోట్ల మంది ముస్లిం మైనారిటీల యొక్క భద్రతా, మనోభావాలు, వారి ఆస్తులకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఆ బిల్లును వెంటనే ఉపసంహరించాలని హిందూపురం కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తూ స్థానిక ఇందిరమ్మ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు సుధాకర్, పి సి సి మెంబర్ శ్యాంకిరణ్, హనుమంతరాయప్ప, కలేం, యూత్ కాంగ్రెస్ అంజి, ఫిరోజ్, జియా, షఫీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# హంద్రీనీవా జలాలతో జిల్లా రైతులను ఆదుకోవాలి

**- టిడ్కో ఇళ్ల లబ్దిదారులకు న్యాయం చేయండి.. - సిపిఐ కార్యదర్శి వేమయ్య**



లేపాక్షి, మేజర్ న్యూస్: కరువు ప్రాంతానికి సాగు తాగు నీరు అందించి ఆదుకోవడమే కాకుండా పిల్ల కాలువలతో పంటల సాగుకు చర్యలు చేపడతామని చెప్పి ముఖ్యమంత్రి చంద్రబాబు కరువు జిల్లా శ్రీసత్యసాయి ను వదిలి సొంత నియోజకవర్గం అయిన కుప్పంకు నీటిని తరలించడం ఏమిటని జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ మండి పడ్డారు. గురువారం సిపిఐ కార్యదర్శి శివప్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య హాజరైయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హంద్రీనీవా నీటిని సాగుకు విడుదల చేయకపోగా, కాలువ లైనింగ్ పనులు సిమెంట్ ర్యాంపు ఏర్పాటు చేయాలని రూ.3 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పిన మాటల్లో పొంతన లేదన్నారు. అభివృద్ధికి సిపిఐ అడ్డు కాదని, పనులు ఎప్పుడు చేస్తారో, ఎప్పుడు ముగిస్తారో చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కరువు జిల్లా అయిన సత్యసాయి లో రూ 2.60 లక్షల ఎకరాలకు సాగునీరు, తాగునీరు ఎప్పడి స్తారో చెప్పాలని, అంతేకాకుండా చెరు వులు, నదులు, కుంటలకు నీటిని పంపాలని డిమాండ్ చేశారు. అయితే గతనెల మార్చి 8న పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన మహా ధర్నా విజయవంతమైందని రాష్ట్ర ప్రభుత్వం రూ.4లక్షలతో పేదలకు ఇళ్లు నిర్మిస్తామని తెలిపారన్నారు. అయితే పేదలకు నిర్మించే ఇంటికి నాణ్యమైన ఇసుక, ఇనుమును ఇవ్వాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 70-80 శాతం పూర్తి అయిన ఇళ్లును కూడా పూర్తి చేయాలన్నారు. టిడ్కో లబ్దిదారుల పరిస్థితి చాలా ఇబ్బందిగా వుందని 2014లో రూ.25 వేల నుంచి రూ.50 వేలు అప్పులు చేసి తిప్పలు పడుతున్న లబ్దిదారులు ప్రస్థుతం వారికి బ్యాంకులో తెచ్చిన అప్పుల నుండి డిమాండ్ నోటీసులు వస్తున్నాయని, వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుందన్నారు. టిడ్కో ఇళ్ల తో పాటు గ్రామీణ ప్రాంతాలలో ఇల్లు లేని పేదలకు వెంటనే ప్రభుత్వం నిర్మాణం చేపట్టకపోతే లబ్ధిదారులతో కలిసి రాష్ట్ర స్థాయిలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి కని శెట్టిపల్లి వినోద్ కుమార్, సహాయ కార్యదర్శి గౌతమ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ నాయకుడు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ అధికారుల జోలికొస్తే ఖబర్దార్ జగన్..

**- జేఏసీ జిల్లా అధ్యక్షుడు అమర్ యాదవ్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : బీసీ అధికారైన రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ ను ఉద్దేశించి ఎస్సై బ్రోకర్ అని వైసిపి అధ్యక్షులు జగన్ రెడ్డి చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ తెలిపారు. జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమర్ యాదవ్ మాట్లాడుతూ.. నీతి నిజాయితీ గా పనిచేస్తున్న ఎస్ఐ సుధాకర్ పైన లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, అలాంటి వాఖ్యలు మానుకోకపోతే బడుగు బలహీన వర్గాల ప్రజలంతా రాజకీయాలకు అతీతంగా ఏకమై 2029 ఎన్నికలలో జగన్ పార్టీకి సింగల్ డిజిట్ నెంబర్ అసెంబ్లీ సీట్లు ఇస్తామన్నారు. గతంలో జగన్ హాయంలో జరిగిన జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్, మున్సిపాలిటీ స్థానిక సంస్థలు ఎన్నికలలో ఇతర పార్టీలకు చెందిన నేతలు నామినేషన్ వేయడానికి వెళితే అప్పుడు వైసిపి నేతలు ఇతర పార్టీల నేతల పై చేసిన దాడులు గుర్తుకు లేవా జగన్ అని ప్రశ్నించారు. ఒక పోలీస్ అధికారి పైన ఇంత దౌర్జన్యంగా, అన్యాయంగా ఆరోపణలు చేస్తుంటే పోలీసు అధికారుల సంఘాలు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. బడుగు బలహీన వర్గాల అధికారుల పైన ఇలాంటి ఆరోపణలు మానుకోకపోతే బీసీలమంతా ఒకటై భౌతిక దాడులు కూడ వెనకాడ బోమని హెచ్చరించారు.

## శింగనమలలో కుండపోత వర్షం

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల వ్యాప్తంగా కుండపోత వర్షం పడింది.శింగనమల మండల కేంద్రంలో భారీ వర్షం కారణంగా పురవీధులన్నీ జలమయంగా మారాయి. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వీధులన్నీ నీటి కాలువలే, కుంటలను తలపిస్తూ కనిపించడం జరిగింది. గురువారం సాయంకాలం 5 గంటల నుంచి ఈదురు గాలులు వీయడంతో పాటు చిన్నపాటి చినుకులు పడుతూ అదికాస్తా భారీ వర్షంగా మారింది.దీనికి తోడు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం రావడం జరిగింది.అకాల వర్షం కారణంగా కొంతమంది రైతుల తమ సంతోషాన్ని వ్యక్తం చేయగా మరి కొంతమంది రైతన్నలు చెరువు ఆయకట్టు కింద సాగు చేసిన వరి పంట నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా వేసవి కాలంలో పూర్తిగా ఉష్ణోగ్రత పెరుగుతున్న సమయంలో భానుడు భగభగ అంటున్న సమయంలో వర్షం రావడం సంతోషకరమని ప్రజలు తెలియజేస్తున్నారు.



## సర్జరీ లేకుండా75 ఏళ్ల వృద్ధుడికి ప్రోస్టేట్ సమస్యకు విముక్తి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : హిందూపురం ప్రాంతానికి చెందిన 75 ఏళ్ల వృద్ధుడికి ప్రోస్టేట్ బాగా పెరిగింది. ఆయనకు అప్పటికే రక్తపోటు, మధుమేహం ఉన్నాయి. వాటికి తోడు ఇషెమిక్ కార్డియోమయోపతి కారణంగా గుండె బాగా బలహీనం అయిపోయింది. గుండె రక్తాన్ని పంప్ చేసే సామర్థ్యం సాధారణంగా 55-70% ఉండాలి. కానీ ఆయనకు కేవలం 25% మాత్రమే ఉంది. అలాంటి వ్యక్తికి ప్రోస్టేట్ బాగా పెరిగిపోయింది. సాధారణంగా 20-25 క్యూబిక్ సెంటీమీటర్లు ఉండాల్సినది కాస్తా 130 సీసీకి చేరింది. కానీ, అప్పటికే ఆయనకు ఉన్న సమస్యల కారణంగా శస్త్రచికిత్స చేయడం అసాధ్యం. అలాంటి సమయంలో ఆయన అనంతపురం లోని కిమ్స్ సవీరా ఆస్పత్రికి వచ్చారు. ఆయనకు అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన ప్రోస్టేటిక్ ఆర్టెరీ ఎంబొలైజేషన్ (పీఏఈ) అనే చికిత్సతో నయం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ మూడే సందీప్ తెలిపారు.

"ప్రోస్టేట్ పెరగడం వల్ల మూత్రవిసర్జనలో కష్టం, అత్యవసరంగా వెళ్లాల్సిరావడం, తరచు మూత్రానికి పోవడం లాంటి సమస్యలుంటాయి. 51-60 ఏళ్ల మధ్యలోని పురుషుల్లో 50% మందికి, 70-79 ఏళ్ల మధ్యలోనివారిలో 70% మందికి, 80 ఏళ్లు దాటినవారిలో 80% పురుషులకు ఈ సమస్య వస్తుంది. ఈ కేసులో రోగికి వయసుతో పాటు ఇతర సమస్యలు కూడా ఉండడం వల్ల ఆయన శస్త్రచికిత్స చేయించుకోవడానికి సుముఖత చూపించలేదు. దాంతో ప్రోస్టేట్ ఆర్టెరీ ఎంబొలైజేషన్ (పీఏఈ) అనే అత్యాధునిక చికిత్స చేయాలని నిర్ణయించాం. ఇది చాలా అరుదైన పద్ధతి. ప్రోస్టేట్ పరిమాణం 100 సీసీ దాటిన వారు, మత్తుమందు ఇవ్వడానికి కుదరని కేసులు, గుండె సమస్యలు ఉన్నవారు.. ఇలాంటివారికి ఈ చికిత్స బాగా ఉపయుక్తం. ఇందులో భాగంగా ప్రోస్టేట్ గ్రంధికి రక్తసరఫరా చేసే రక్తనాళాల్లోకి చిన్నచిన్న కణాలను ఇంజెక్ట్ చేస్తాం. దానివల్ల అవి సన్నబడిపోయి, ప్రోస్టేట్‌కు రక్తసరఫరా బాగా తగ్గిపోతుంది. అప్పుడు ప్రోస్టేట్ క్రమంగా కుచించుకుపోయి, లక్షణాలు తగ్గుతాయి. దీన్ని సాధారణంగా ఔట్‌పేషెంట్ విధానంలో క్యాథ్ ల్యాబ్‌లోనే చేస్తాం. ఇది చాలా సురక్షితమైనది, సమర్థంగా పనిచేస్తుంది అని డాక్టర్ మూడే సందీప్ తెలిపారు. ఇందులో ఆస్పత్రిలో గడపాల్సిన సమయం తగ్గిపోతుంది, త్వరగా తమ పనులు తాము చేసుకోవచ్చు. అలాగే, ప్రోస్టేట్ శస్త్రచికిత్స చేస్తే లైంగిక సామర్థ్యం తగ్గుతుంది. ఇందులో ఆ సమస్య కూడా ఉండదు" అని ఈ చికిత్సలో పాల్గొన్న డాక్టర్ జి.దుర్గాప్రసాద్, డాక్టర్ వై. మధుమాధవరెడ్డి చెప్పారు.